Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 106 పేజీలు 8 వెల : 5 ఆదివారం 19 అక్టోబర్ 2025

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో

మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉత్తేజిత తెలుగు దినపత్రికకు మరియు UV9 కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను

ఉత్తేజిత దినపత్రిక UV9

Contact : 94401 40418, 63038 17489




## కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్దరణ చేస్తాం

సరైన సమయంలో దీనిపై నిర్ణయం తీసుకుంటాం

కేంద్రహోంమంత్రి

అమిత్ షా వెల్లడి


# బందరు ప్రజలు మోసం చేస్తున్న మంత్రి

## కొల్లు రవీంద్ర తీరుపై మండిపడ్డ పేర్ని నాని



మచిలీపట్నం: మచిలీపట్నం ప్రజలతో మంత్రి కొల్లు రవీంద్ర ఆటలాడుతున్నాడని వైసీపీ నేత పేర్నినాని అన్నారు. కొల్లు రవీంద్ర స్వార్ధం కోసం జనంతో ఆటలాడుతున్నారు.. 13వ తేదీన మున్సిపల్ అధికారులతో ఒక నోటీస్ ఇప్పించారు.. జూలైలోనే మున్సిపల్ అధికారులతో కొల్లు రవీంద్ర ఓ ప్లాన్ ను రెడీ చేసుకున్నారు.. బెల్లపుకోట్ల సందును నేను మొదటి సారి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే విస్తరణ చేశా.. 2014లో మంత్రిగా ఉన్నప్పుడు రోడ్డు విస్తరణ చేయాలనే ఆలోచన రాలేదు.. రోడ్డు విస్తరణపై పేపర్లో వచ్చే వరకూ ఎవరికీ తెలియదు.. హడావిడిగా పేపర్ ప్రకటనపై మచిలీపట్నం ప్రజల్లో ఆందోళన మొదలైంది.. రూ. 10 కోట్లతో మిల్లు, 20 కోట్లతో కమర్షియల్ కాంప్లెక్స్, 5 కోట్లతో గెస్ట్ హౌస్ కడుతున్నాడు.. కొల్లు రవీంద్ర చేపట్టే ఒక్క నిర్మాణానికీ ప్లాన్లు లేవు.. చిన్నచిన్న వారిపై ప్రతాపం చూపించే మున్సిపల్ కమిషనర్ కు కొల్లు రవీంద్ర నిర్మాణాలు కనిపించలేదా అని మాజీ మంత్రి పేర్నినాని ప్రశ్నించారు. ఇక, ప్లాన్లు లేకుండా నిర్మాణాలు జరుగుతుంటే ముడా కళ్లు మూసుకుందా అని మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్నినాని ప్రశ్నించారు. మంత్రి కొల్లు రవీంద్ర అండ చూసుకుని మున్సిపల్ కమిషనర్ రెచ్చిపోతున్నాడు.. సామాన్యులు ఇల్లు కట్టుకుంటుంటే మున్సిపల్ సిబ్బంది వాలిపోతున్నారు అని ఆరోపించారు. స్థానిక టీడీపీ ఇంఛార్జ్ లకు కమిషన్ ఇస్తేనే అనుమతులు ఇస్తున్నారు.. నువ్వు మీ ఇంఛార్జిలకు ఎంత కమిషన్ ఇచ్చావ్ కొల్లు రవీంద్ర.. బడ్డీ కొట్లు కూలగొట్టించి నీ ఇంఛార్జీలకు కమిషన్లు ఇప్పించి మళ్లీ అక్కడే షాపులు పెట్టించావ్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొల్లు రవీంద్ర కడుతున్న కమర్షియల్ కాంప్లెక్స్ కు కనీసం ఎ÷-లాన్ లేదు.. తన కాంప్లెక్స్ ఎ÷-లాన్ కోసం రోడ్డును విస్తరణ చేయిస్తున్నాడు.. చంద్రబాబు, లోకేష్ ఆశ్చర్యపోయే స్థాయిలో కొల్లు రవీంద్ర ఆస్తులు పోగేశాడు అని పేర్నినాని ఆరోపించారు.

# ఎపి ఉద్యోగులకు శుభవార్త



పెండింగ్‌లో ఒక డిఎ ఇవ్వడానికి అంగీకారం

ఉద్యోగాల సంఘాల నేతలతో భేటీలో చంద్రబాబు

గత ప్రభుత్వం అన్నీ పెండింగ్‌లో పెట్టిందని విమర్శ

అమరావతి: రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఉద్యోగ సంఘాల నేతలు, మంత్రులతో ఉండవల్లిలోని నివాసంలో సీఎం సమావేశమయ్యారు. అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. ఉద్యోగులకు ఒక డీఏ ఇవ్వాలని నిర్ణయించాం. నవంబరు ఒకటిన వారి ఖతాల్లో జమ చేస్తాం. ప్రభుత్వంపై ప్రతి నెలా రూ.160 కోట్ల అదనపు భారం పడుతుంది. పోలీసులకు ఈఎల్.. ఒక ఇన్‌స్టాల్ మెంట్ ఇస్తాం. 60 రోజుల్లోపు ఉద్యోగుల మెడిక్లెయిమ్ సిస్టమ్ స్ట్రీమ్‌లైన్ చేస్తాం. ఆర్టీసీ ఉద్యోగులకు ఒక ప్రమోషన్ పెండింగ్‌లో ఉంది.. అది కూడా క్లియర్ చేస్తాం అని సీఎం తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రధాన భాగస్వామ్యులు అని, అందుకే వారి సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించే ప్రయత్నంచేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత అనేక స్టక్చ్రరల్ చేంజెస్ వచ్చాయి.. కొన్నింటిని సరిదిద్దే సమయంలో ప్రభుత్వం మారడంతో సమస్యలు ఎక్కడివి అక్కడే ఉండిపోయాయి.. మొత్తం 7 వేల కోట్ల రూపాయల డిఎ పెండింగ్ లో ఉంది.. సరెండర్ లీవ్ కు రూ. 830 కోట్లు బకాయిలు ఉన్నాయి.. గత ప్రభుత్వ హయంలో జరిగిన విధ్వంసాన్ని సరిచేయడానికి 15 నెలలు పట్టింది.. ఉద్యోగులు ఉద్యోగ సంఘాలు రాష్ట్ర అభివృద్ధి లో ప్రధాన భాగస్వాములు.. ఉద్యోగులు ఎక్కువ వచ్చారు ఆదాయం తగ్గింది.. ఉద్యోగులకు రూ. 34 వేల కోట్లు బకాయిలు ఉన్నాయి.. 4 డీఏలు పెండింగ్ ఉన్నాయి.. రూ. 7000 కోట్ల రూపాయలు డీఏ బకాయిలు వచ్చాయి.. రాష్ట్రాలు క్యాపిటల్ ఎక్సెపెండిచర్ పెంచి ఆదాయాలు పెంచుకుంటే మన వద్ద రివర్స్ అయ్యింది.. ఎక్సైజ్ లో భవిష్యత్తు ఆదాయంపైనా అప్పు తెచ్చారు అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ క్రమంలో నాలుగు పెండింగ్ డీఏలకు గాను ఒక డీఏను ఇవ్వడానికి ఒప్పుకుంది.
నవంబర్ 1 నుంచి ఉద్యోగులకు ఒక డీఏ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం.. దీని కోసం ప్రతి నెలా రూ.160 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు చెప్పారు. అలాగే, మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవ్ ను 180 రోజులు ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. రిటైర్ అయ్యేలోపు ఎప్పుడైనా ఈ చైల్డ్ కేర్ లీవ్ తీసుకునే అవకాశం కల్పించారు. అయితే, మొత్తం ఉద్యోగులకు కలిసి రాష్ట్ర రెవెన్యూలో 99.50 శాతం జీతభత్యాలకు పోతోంది అన్నారు. రూ. 51,200 కోట్లు ఉద్యోగుల జీతాలకు ఖర్చు చేయాల్సి వస్తుంది.




## స్వచ్ఛతలో ఎపికి గుర్తింపు

**గూగుల్‌తో ప్రత్యక్షంగా, పరోక్షంగా 2లక్షల ఉద్యోగాలు**

**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు**

శ్రీకాకుళం: స్వచ్ఛతలో ఏపీకి దేశ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. స్వచ్ఛాంధ్ర సేవా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. సూర్యభగవానుడి పరిసరాల్లో స్వచ్ఛతా కార్యక్రమం చేశామని.. 25 లక్షల మొక్కలు నాటామని తెలిపారు. సైకిల్ ట్రాక్‌లు నగరంలో ఏర్పాటు చేస్తామని.. సైకిల్ ఫర్ సండే సైకిల్ రూట్‌లను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. గూగుల్ ఓ చరిత్రాత్మకమైన పెట్టుబడి అని.. న భూతో న భవిష్యత్ అంటూ పేర్కొన్నారు. గూగుల్‌ను రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు మంత్రి లోకేష్ విశేషమైన కృషి చేశారని కొనియాడారు. దీని ద్వారా 1,88,000 వేల ఉద్యోగాలు డైరెక్ట్‌గా, ఇండైరెక్ట్‌గా రానున్నాయన్నారు కేంద్రమంత్రి . డేటా సెంటర్‌కు అనుబంధంగా పవర్, వాటర్, ఫుడ్ ఇండస్ట్రీలు వస్తాయని తెలిపారు.



# జగన్ దుష్ప్రచారాలు తిప్పికొడుతూనే ఉండాలి

## ప్రతి ఒక్కరూ దీనిపై ప్రజల్లో చర్చించాలి

## పార్టీ నేతలకు బాబు హితబోధ

అమరావతి: జగన్ చేస్తున్న కుట్రలపై ప్రభుత్వంతో పాటు పార్టీ నేతలు కూడా సమాంతరంగా పని చేయాల్సిందేనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. నిరంతరం వారు చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొట్టాల్సిందేనని, ప్రజల్లో దోషిగా నిలబెట్టాల్సిందేనని అన్నారు. మంత్రులు మాట్లాడారు కదా.. మాకెందుకులే అనుకొని పార్టీ నేతలు ఉంటే సరిపోదన్నారు. కూటమి ప్రభుత్వంపై జగన్ చేస్తున్న విష ప్రచారాన్ని అడ్డుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని తేల్చి చెప్పారు. పార్టీ నేతలు సైతం మీడియా ద్వారా జగన్ అసత్య ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జోగి రమేష్‌ను మద్యం స్కామ్‌లో ఇంకా అరెస్టు చేయలేదనే చర్చ జరుగుతుందని సీనియర్ నేతలు సీఎం వద్ద ప్రస్తావించారు. మద్యం అంశంలో సిట్ విచారణ కొనసాగుతున్నందున.. చట్టం తన పని తాను చేసుకుపోతుందని చంద్రబాబు వారితో అన్నట్టు సమాచారం.
గూగుల్ డేటా సెంటర్ విశాఖకు రావడం పట్ల సీనియర్ నేతలు చంద్రబాబుని అభినందించారు. తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో.. రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, వర్ల రామయ్య తదితర నేతలు ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. పార్టీ కార్యాలయంలో జరుగుతున్న మార్పులను చంద్రబాబు పరిశీలించారు.
కొన్ని సూచనలు చేశారు.

# కల్తీమద్యం సూత్రధారులను వదిలేది లేదు

## మరోమారు ఘాటు హెచ్చరిక చేసిన మంత్రి కొల్లు



అమరావతి: కల్తీ మద్యంలో సూత్రధారులు, పాత్రధారులందరికీ చుక్కలు చూపిస్తామని ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. ఈ విషయంలో ప్రభుత్వం వెనక్కి పోదని, కఠిన చర్యలు తప్పవని కూడా అన్నారు. మద్య నిషేధం అమలు చేశాకే 2024లో ఓట్లు అడుగుతామని చెప్పి.. కల్తీ మద్యం అమ్మిన నీచ చరిత్ర వైకాపాదని ధ్వజమెత్తారు. పేర్ని నానికి మతి భ్రమించి ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదన్నారు. రూ.99 బ్రాండ్లు నిలిపివేశామనడం అతని అజ్ఞానానికి నిదర్శనమని దుయ్యబట్టారు. డిజిటల్ పేమెంట్లు ఎవరి హయాంలో లేకుండా చేశారో ప్రజల్ని అడిగితే చెబుతారన్నారు. ఇండెంట్ ప్రకారమే మద్యం సరఫరా చేస్తారనే కనీస జ్ఞానం లేదా?అని ప్రశ్నించారు. గత ఐదేళ్లు కల్తీ మద్యం అమ్మిందెవరో ప్రజలు గుర్తించే వైకాపాను తరిమికొట్టారని తెలిపారు. ములకలచెరువు, ఇబ్రహీంపట్నం ఘటనల విచారణ పారదర్శకంగా జరుగుతోందని వెల్లడించారు. సిట్ విచారణను కూడా తప్పుదోవ పట్టించేలా వైకాపా సోషల్ మీడియా కుట్ర చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా నేతల ప్రోత్సాహంతోనే కల్తీ మద్యం తయారు చేసినట్లు జనార్ధనరావు అంగీకరించాడన్నారు. ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకే కల్తీ మద్యం తయారు చేసినట్లు అంగీకరించాడని వ్యాఖ్యానించారు. హోలోగ్రామ్, ట్రాక్ అండ్ ట్రేస్ విధానం 2014-19లోనే తీసుకొచ్చామని గుర్తు చేశారు.




# నేటినుంచి ఆస్ట్రేలియ పర్యటనకు లోకేశ్

## సిఐఐ సదస్సుకు పెద్దెత్తున ప్రచారం

అమరావతి:ఏపీ విద్యా,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నేటినుంచి ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. ఈనెల 19 నుంచి 24 వరకు ఆరు రోజులపాటు ఆస్ట్రేలియాలో లోకేష్ పర్యటిస్తారు. ఈ మేరకు మంత్రి ఆస్ట్రేలియా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఇందులో భాగంగా ఆస్ట్రేలియా వర్సిటీల్లో అధునాతన బోధనా పద్ధతులపై అధ్యయనం చేయనున్నారు. సీఐఐ పార్ట్‌నర్ షిప్ సమ్మిట్ విజయవంతంపై రోడ్ షోలకు మంత్రి లోకేష్ హాజరుకానున్నారు. కాగా.. ఏపీకి భారీ పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా మంత్రి లోకేష్ ఇప్పటికే వివిధ దేశాల్లో పర్యటించిన విషయం తెలిసిందే. ఆయా పర్యటనలు విజయవంతమై అనేక కీలక పెట్టుబడులను రాష్ట్రానికి తీసువచ్చారు. తాజాగా ఇప్పుడు ఆస్ట్రేలియాలో మంత్రి లోకేష్ పర్యటించనున్నారు. ఆదివారం నుంచే ఈ పర్యటన కొనసాగనుంది. ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్‌లో పాల్గొనాలని లోకేష్‌కు ఢిల్లీలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ప్రత్యేక ఆహ్వాన లేఖను పంపిన విషయం తెలిసిందే.

# తల్లిదండ్రులను పట్టించుకోకపోతే ఉద్యోగుల జీతంలో కోత విధిస్తాం



హైదరాబాద్: నిస్సహాయకులకు సహాయం అందించడమే మన బాధ్యత అని గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. తల్లిదండ్రులు, పుట్టి పెరిగిన ఊరును అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యత.. మీరందరూ అందుకు అంకితమవుతారని పూర్తి విశ్వాసం ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యోగార్థులు ఎవరైనా తల్లిదండ్రులను పట్టించుకోకపోతే .. మీ జీతంలో 10 నుంచి 15శాతం కోత విధించి తల్లిదండ్రుల ఖాతాలో వేస్తానని అన్నారు. ఒకటో తేదీ మీ జీతం ఎలా వస్తుందో.. అలాగే మీ తల్లిదండ్రుల అకౌంట్‌లో ఒకటో తేదీన పడుతుంది. దీని కోసం త్వరలో చట్టం తీసుకొస్తాం అని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. హైదరాబాద్ శిల్ప కళావేదికలో జరిగిన కార్యక్రమంలో గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన 783 మంది అభ్యర్థులకు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎస్ రామకృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్.. చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...శ్రీకాంతాచారి, వేణుగోపాల్‌రెడ్డి, ఈషాన్‌రెడ్డి, యాదయ్య లాంటి యువ విద్యార్థులు తమ జీవితాలను ధారపోసి.. ఆత్మబలిదానాలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. యూనివర్సిటీల్లో ఉంటూ వేలాది మంది విద్యార్థులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. కానీ, ఆనాటి రాజకీయ పార్టీల నాయకులు.. నీళ్లు, నిధులు, నియామకాలనే నినాదాన్ని, తెలంగాణ ప్రజల బలమైన ఆకాంక్షను ఆయుధంగా మార్చుకొని పదేళ్లు రాష్ట్రంలో అధికారాన్ని చెలాయించారు. కానీ, నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోలేదు. వాళ్ల కుటుంబ సభ్యులు, బంధువర్గాన్ని ఆగర్భ శ్రీమంతులు చేయటం కోసమే పదేళ్లు పరిపాలన సాగింది. ప్రజల గురించి ఆలోచించి ఉంటే కాళేశ్వరం..కూలేశ్వరం అయి ఉండేది కాదు. రూ.లక్ష కోట్లతో కట్టిన ఒక ప్రాజెక్టు మూడేళ్లకే కూలిన ఘటన ప్రపంచంలో ఎక్కడా జరగలేదన్నారు. తన ఫామ్‌హౌజ్‌లో ఎకరా పంటపై రూ.కోటి ఆదాయం వస్తుందని ఒక పెద్దాయన చెప్పారు. ఎకరాపై రూ.కోటి ఆదాయం వచ్చే విద్యను యువత, ప్రజలకు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలన్నారు. అలాంటి ప్రయోగం రైతులకు చెబితే రైతులంతా బాగుపడేవారు కాదా అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యం ఇచ్చింది. ప్రభుత్వ పాఠశాలలో చదివిన నేను ఈ స్థాయిలో ఉన్నానంటే మీ ఆశీర్వాదాలే కారణం. రూ.3కోట్లు తీసుకుని గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చారని గత పాలకులు ఆరోపణలు చేశారు. పేదింటి బిడ్డలు రూ.3 కోట్లు ఇచ్చి ఉద్యోగం కొనగలరా? కష్టపడి చదివిన వారిని అవమానించేలా మాట్లాడారు. రాజకీయ చౌకబారు విమర్శలు విమర్శలు ఎదుర్కొన్నప్పుడు చాలా ఆవేదన కలిగింది. గతంలో ఎన్నడూ జరగని కులగణన.. కాంగ్రెస్ పోరాటం వల్లే త్వరలో సాధ్యం కానుందని రేవంత్‌రెడ్డి అన్నారు. అమరుల ఆశయ సాధనపై వాళ్లు ఆలోచన చేసి ఉంటే మీకు ఎనిమిదేళ్ల క్రితమే ఉద్యోగాలు వచ్చేవి. వాళ్ల కుటుంబంలో పదవులు భర్తీ చేసుకున్నారు తప్ప, గ్రూప్ 2 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వలేదు. పదిహేనేళ్లుగా గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీ జరగలేదంటే, ఇంతకంటే దౌర్భాగ్యం మరొకటి ఉంటుందా? ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మేం గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేశాం. గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించి ఇవాళ నియామక పత్రాలను అందిస్తున్నామని సీఎం రేవంత్ అన్నారు. మిమ్మల్ని తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములను చేసే బాధ్యత టీజీపీఎస్సీ తీసుకుంది. మీరు.. మేము వేరు కాదు. మీరే మేము.. మేమే మీరు. చీకటి రోజులు పోవాలి.. నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని గ్రూప్ 1 విషయంలో సమస్యలన్నింటినీ ఎదుర్కొని నియామక పత్రాలు అందజేశాం. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. గత పాలకులు ఉద్యోగాల భర్తీని అడ్డుకునేందుకు కేసులు వేసి అక్రమ సంపాదనతో ఏర్పాటు చేసుకున్న సోషల్ మీడియా వ్యవస్థతో మాపై బురద జల్లే ప్రయత్నం చేశారు. అలాంటి ఏ వ్యవస్థ మాకు లేదు.. మా వ్యవస్థనే మీరు.. ఆ వ్యవస్థలో మీరే మా కుటుంబ సభ్యులు. ఇప్పటి వరకు మీరు సామాన్యులు.. ఈ రోజు నుంచి మీరు ఆఫీసర్స్. మీ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి రైజింగ్ తెలంగాణ 2047 విజన్ డాక్యుమెంట్ కు అనుగుణంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశంలోనే తెలంగాణను అభివృద్ధిలో ఆదర్శంగా నిలపాలి.

రక్తం చెమటగా మార్చి మిమ్మల్ని ఇంతవాళ్లను చేసిన తల్లిదండ్రులను మరిచిపోవద్దు. నిస్సహాయులకు సహాయం చేయండి.. పేదలకు అండగా నిలవండి. గత పాలకుల పాపాల పుట్ట పగులుతోంది. వాళ్ల దోపిడీ గురించి మేం చెప్పడం కాదు..వాళ్ల కుటుంబ సభ్యులే చెబుతున్నారు. హాస్టల్స్ లో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయితే వాళ్లు పైశాచిక ఆనందం పొందుతున్నారు. సెంటిమెంట్ తో మళ్లీ అధికారంలోకి రావాలను కుంటున్నారు. అలాంటి వారి పట్ల మీరు జాగ్రత్తగ ఉండాలి. ఎలాంటి ప్రమాద ఘటనలు జరగకుండా, ఫుడ్ పాయిజన్ తో ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా చూడాలి. సమర్థవంతంగా పనిచేసి ఆదర్శంగా నిలవాలని కొత్తగా ఉద్యోగాల్లో నియమితులైన వారిని ఉద్దేశించి సిఎం ప్రసంగించారు.

# నిధుల కొరత ఉన్నా నెట్టుకు వస్తున్నాం



విజయవాడ: నగరంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..తూర్పు నియోజకవర్గంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనటం జరిగిందని.. ఈ కార్యక్రమాన్ని 2014లో సీఎం చంద్రబాబు ప్రారంభించినట్లు గుర్తుచేశారు. పీఎం మోదీ ఏ నిబంధనలు అయితే పెట్టారో అవే స్వచ్ఛాంధ్రలో ఉన్నాయని తెలిపారు. ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఉంటుందని.. ప్రతి నెల ఒక థీమ్‌తో ముందుకు వెళ్తున్నామన్నారు. కాలుష్య నివారణ , సోలార్, గ్రీన్ ఎనర్జీ, సూర్య ఘర్ వంటి వాటిపై అవగాహన కల్పించడం జరుగుతుందని వెల్లడించారు. సూర్య ఘర్‌లో ప్రతి ఒక్కరికి సబ్సిడీ ఉంటుందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలకు పూర్తి స్థాయిలో సబ్సీడీ అందిస్తున్నామని తెలిపారు. డ్రైనేజ్ వాటర్‌ను కాల్వలోకి మళ్ళించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. 2014, 2019 లో అనేక స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపట్టామని.. కానీ 2019, 2024 మధ్య స్వచ్ఛాంధ్రను పక్కన పెట్టారని మండిపడ్డారు. మళ్ళీ 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి స్వచ్ఛాంధ్రను పట్టాలు ఎక్కించడం జరిగిందన్నారు. మున్సిపలిటీలో లైట్స్, రోడ్డుపై దృష్టిపెట్టామని చెప్పారు. నిధుల కొరత ఉన్న మాట వాస్తవమని.. గత ప్రభుత్వం చేసిన 10 లక్షల కోట్ల అప్పులు ఉన్నందున కొంత ఇబ్బంది ఉందన్నారు. అన్నింటినీ అధిగమిస్తూ ముందుకు వెళ్తున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణతో పాటు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్లు సాధించి తీరుతాం



ఖమ్మం: కులగణన ఆధారంగా బీసీల రిజర్వేషన్ల కోసం శాసనసభలో అన్ని పార్టీల ఆమోదం తీసుకొని హైకోర్టు, సుప్రీంకోర్టు ద్వారా న్యాయం కోసం ముందుకెళ్లామని మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. సత్తుపల్లిలో చేపట్టిన బీసీ బంద్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ ప్రజల మనోభావాలకు తగ్గట్టుగా రాజ్యాంగబద్ధంగా అందరికీ సమన్యాయం జరిగి, రాజ్యాధికారం కల్పించాలనేదే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఉద్దేశమని పేర్కొన్నారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ పాదయాత్ర చేపట్టారని మంత్రి తుమ్మల గుర్తు చేశారు.అందరికీ విద్యా, ఉద్యోగం కల్పించాలనే గొప్ప సామాజిక విప్లవం కోసం రాహుల్ గాంధీ మేనిఫెస్టో రూపొందించారని మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. కొద్ది తేడాతో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాలేక పోయిందని అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ప్రజలకు ఇచ్చిన మాట ప్రకామరమే.. బీసీ రిజర్వేషన్ల కోసం రాజ్యాంగబద్ధంగా ఉన్న అధికారాలతోనే చట్టం చేశామని పేర్కొన్నారు. చట్టబద్ధత ఇవ్వాల్సిన గవర్నర్లు, రాష్ట్రపతి పట్టించుకోవడం లేదని తుమ్మల ఆరోపించారు. న్యాయబద్ధంగా చట్టసభల్లో అమలు చేసిన కూడా సాంకేతిక కారణాలతో బీసీ రిజర్వేషన్ల అమలుకు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. గుజరాత్ రాష్ట్రంలో చట్ట సవరణ ద్వారానే ప్రధానమంత్రి మోదీ బీసీగా కన్వర్ట్ అయ్యారని మంత్రి తుమ్మల తెలిపారు. నరేంద్ర మోదీ కులం బీసీ కాకపోయినా అక్కడ రాష్ట్ర ప్రభుత్వం ఆయన సామాజిక వర్గాన్ని బీసీలో చేర్చిందని పేర్కొన్నారు. బీసీగా ప్రధానమంత్రి స్థానం దక్కించుకున్న మోదీ, తెలంగాణలో బీసీలకు న్యాయం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరావు డిమాండ్ చేశారు.

# తెలంగాణ ఉద్యమతరహాలో బిసి ఉద్యమం



హైదరాబాద్: తెలంగాణ ఉద్యమం మాదిరిగా మరో బీసీ ఉద్యమాన్ని చేపడతామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. బీసీల బంద్‌కు మద్దతుగా ఆటోలతో ర్యాలీగా బయల్దేరి హైదరాబాద్ లోని ఖైరతాబాద్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి మాట్లాడారు. గంటపాటు ఖైరతాబాద్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ బిడ్డలు తమకు రిజర్వేషన్లు కావాలని కోరుతున్నారని.. రిజర్వేషన్లు ఇచ్చే పార్టీలే బంద్ కు మద్దతు ప్రకటించటం నవ్వులాటగా ఉందని ఎద్దేవా చేశారు. దొంగ జీవోలు ఇచ్చిన కాంగ్రెస్, బీసీ బిల్లును పాస్ చేయించాల్సిన బీజేపీలు బంద్ కు మద్దతు పేరుతో డ్రామాలు చేస్తున్నాయని మండిపడ్డారు. హంతకులే వచ్చి నివాళులు అర్పించినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బీసీ బిడ్డలను పదే పదే మోసం చేస్తున్నారని.. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి బీసీలను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ బీసీ బిడ్డల పంతం దేశానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. యూనైటెడ్ ఫూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో జాగృతి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని.. బీసీ బంద్ ను విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నట్లు తెలిపారు. బీసీల రిజర్వేషన్లు అమలు చేసేలా టెక్నికల్ గా ప్రభుత్వాలు సరైన వాదనలు వినిపించటం లేదని కవిత విమర్శించారు. ఈ కారణంగానే బీసీలకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో తీర్పులు వస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ రూల్స్ ప్రకారం జనగణన నిర్వహించలేదని చెప్పారు. జీవో 9 విషయంలో కూడా కాంగ్రెస్ కు చిత్తశుద్ధి లేదని.. అందుకే కోర్టు జీవో ను కొట్టేసిందని అన్నారు. బీసీల రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, బీజేపీలకు చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. ఇప్పటికిప్పుడే ఎన్నికలు జరగాల్సినంత తొందర ఏముంది? అని ప్రశ్నించారు. మహారాష్ట్ర, తమిళనాడు లో 5 ఏళ్ల వరకు ఎన్నికలు జరగలేదని.. బీసీలకు రిజర్వేషన్ల అంశం తేలిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ లకు బిల్లులు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ వారిని ఇబ్బంది పెడుతోందని ్ర÷ర్ అయ్యారు. బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన పార్టీలు చిత్తశుద్ధిగా పనిచేయాలని తాను డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు.

మానవహారంలో పాల్గొన్న యూపీఎఫ్ కన్వీనర్ బొల్ల శివశంకర్ మాట్లాడుతూ.. '78 ఏళ్లుగా బీసీలు రాజ్యాధికారం కోసం కొట్లాడుతున్నారు. కానీ రాజకీయ పార్టీలు బీసీ లను మోసం చేస్తున్నాయి. రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ డ్రామాలు చేస్తోంది. రాష్ట్రపతి వద్ద బిల్లును పాస్ చేయించకుండా బీజేపీ కూడా నాటకాలు ఆడుతోంది. బీఆర్ఎస్ కూడా కులగణన చేయకుండా మోసం చేసింది. జూబ్లీహిల్స్ లో బీసీల ఓట్ల కోసం కాంగ్రెస్ నాటకం చేస్తోంది. ఏ పార్టీ కూడా బీసీలకు మంచి చేయటం లేదు. బీసీలు మూడో ఫ్రంట్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. దొంగ మాటలు చెప్పే పార్టీలకు బీసీలంతా బుద్ధి చెప్పే రోజు వస్తుంది. రిజర్వేషన్ల విషయంలో తూతూ మంత్రంగా చేతులు దులుపుకునే ప్రయత్నం చేయవద్దు. బీసీలు మీ చెప్పు చేతల్లో లేరు. మీ పాపాల లెక్కను మేము రాసుకుంటాం. బీసీలను మోసం చేస్తున్న అన్ని పార్టీలకు రాబోయే రోజుల్లో బుద్ధి చెబుతాం. బీసీల పట్ల మద్దతు ఇవ్వాలని కోరుతున్నాం' అని వ్యాఖ్యానించారు.

# తెలంగాణ ఉద్యమ తరహాలో పోరాటం

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం ఎలా సాధ్యమైందో బీసీ రాజ్యాధికారం కూడా అలాగే సాధ్యం అవుతుందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆశయాన్ని ముద్దాడే వరకు ఐక్యంగా ఉద్యమాలు చేద్దామని బీసీ వర్గానికి పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని జూబ్లీ బస్ స్టేషన్, సికింద్రాబాద్ లో బీసీల బంద్ లో ఈటెల పాల్గొన్నారు. స్థానిక ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణంగా మద్దతు తెలిపిందని చెప్పారు. ఇందులో భాగంగానే ఈరోజు ఉదయం సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ వద్ద 'తెలంగాణ బంద్ లో పాల్గొని మద్దతు తెలిపినట్లు వివరించారు. బీసీ రిజర్వేషన్ అమలు కాదని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో చెప్పారని.. అన్నీ తెలిసినా బీసీలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. తమిళనాడు ఒక్కటి మాత్రమే నిజాయితీగా రిజర్వేషన్లు అమలు చేసిందని చెప్పారు. పెరియార్ మొదలు అనేక గొప్ప ఉద్యమాలు జరిగాయని అన్నారు. 21 మంది రిటైర్డ్ ఐఏఎస్ అధికారులతో రెండేళ్లపాటు బీసీల ఆర్థిక, సామాజిక, విద్య అన్ని రంగాలపై సమగ్ర సర్వే చేసి.. ఆ రిపోర్ట్ తో రాజ్యాంగంలో 9వ షెడ్యూల్ లో చేర్చారని గుర్తు చేశారు. తెలంగాణలోనూ కేసీఆర్ ఒకసారి సర్వే చేసి బీసీ కమిషన్ వేశారని.. ఎన్ని వేసిన నిజాయితీ లేదు కాబట్టి

అమలు కాలేదని విమర్శించారు. ప్రభుత్వం కూడా పేరుకు కమిషన్లు వేశారు తప్ప నిజాయితీ లేదని దుయ్యబట్టారు ఈటల. లెక్కలు తీశారు.. కానీ అవన్నీ తప్పుల తడక అని విమర్శించారు. 52 శాతం ఉంటే 42 శాతం అని కాకి లెక్కలు చెప్తున్నారని మండిపడ్డారు. తాను చెప్పేది అబద్ధమైతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. తాను మాట్లాడిన మాటలపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని అన్నారు. తామెంత మంది ఉన్నామో.. తమకు అంత కావాలని అన్నారు. యాచించే స్థాయిలో కాదు శాసించే స్థాయిలో బీసీలు ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అయినా.. స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఒక్క బీసీ, ఒక ట్రైబల్ ముఖ్యమంత్రి కాలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రంలో బీసీలు 8మంది మంత్రులుండాలని కానీ, ముగ్గురే ఉన్నారని ధ్వజమెత్తారు. ఉన్నా వారికి ఇచ్చిన మంత్రి శాఖలు చిన్నవే అని పేర్కొన్నారు. బీసీల పట్ల మొసలికన్నీరు కాకపోతే నామినేటెడ్ పోస్టుల్లో ఎందుకు బీసీలకు స్థానం కల్పించలేదు? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణలో బీసీని సీఎం చేస్తానని ప్రకటించిన ప్రధాని మోదీ క్యాబినెట్ లో 27మంది క్షఃఅ మంత్రులు ఉన్నారని గుర్తు చేశారు. బీజేపీ నిజాయితీని ఎవరు శంకించలేరని అన్నారు. మాదిగ రిజర్వేషన్ చేస్తామని మాట ఇచ్చి ప్రధాని అమలు చేశారని గుర్తు చేశారు. తమిళనాడులో ఏ పద్ధతి ప్రకారం చేశారో అదే పద్ధతిలో ఇక్కడ కూడా చెయ్యాలని రేవంత్ సర్కార్ ను డిమాండ్ చేశారు. ఈ బంద్ కి పిలుపు ఇచ్చింది బీసీ జేఏసీ అని.. అనివార్యంగా అన్ని పార్టీలు పాల్గొనాల్సిన పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. ఈ ఉద్యమం ఇక్కడితో ఆగదని చెప్పారు. బీసీ బంద్ విజయవంతం కావడం తొలిసారని చెప్పుకొచ్చారు. 42 శాతం రిజర్వేషన్ల స్థానిక సంస్థలలో మాత్రమే కాదు.. చట్టసభల్లోనూ వచ్చే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

# అసహ్యించుకునేలా వైకాపా అసత్య ప్రచారాలు

విజయవాడ: ప్రజలు అసహ్యించుకునేలా వైకాపా అసత్యాలు చెబుతోందని మంత్రి పార్థసారథి అన్నారు. ప్రపంచమంతా ఏపీ దిశగా చూస్తుంటే.. వైకాపా మాత్రం అసత్యాలు మాట్లాడుతోందని విమర్శించారు. నకిలీ మద్యంపై కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ విషయంలో ఎవర్నీ వదిలిపెట్టేదిలేదన్నారు. గత ప్రభుత్వ నేతలు ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి రూ.వేల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు సమర్థపాలన చూసి ఏపీకి పరిశ్రమలు వస్తున్నాయన్నారు. ప్రజల్లో వైషమ్యాలు రెచ్చగొట్టేలా వైకాపా నేతలు ప్రవర్తిస్తున్నారు. రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్నారు. కల్తీ మద్యంపై వైకాపా నేతలు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. వైకాపా హయాంలో నాసిరకం మద్యం వల్ల ప్రజలు అనారోగ్యం పాలయ్యారు. నకిలీ మద్యాన్ని మా ప్రభుత్వం ఉక్కుపాదంతో అణిచివేస్తోంది. సిట్ రిపోర్టుకు అనుగుణంగా తదుపరి చర్యలు ఉంటాయని పార్థసారథి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతోందని మంత్రి పార్థసారథి అన్నారు. గోబెల్స్ సిగ్గుపడేలా అభివృద్ధి జరుగుతోందన్నారు. వైసీపీ అసత్య ఆరోపణలు చేస్తోందని మండిపడ్డారు. గత ఐదేళ్లు ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని... ప్రజలు ఎలా బుద్ధి చెప్పారో ఎన్నికల్లో చూశామన్నారు మంత్రి. మద్యం కుంభకోణాల్లో వాస్తవాలు బయటపడుతున్నాయని.. దీనితో కల్తీ మద్యం పేరిట డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. నాటి వైసీపీ పాలనలో మద్యంలో కూడా హానికర పదార్థాలు ఉన్నాయని రిపోర్ట్ వచ్చిందని వెల్లడించారు. అయితే ఈరోజు మద్యం పరీక్షల్లో హానికర పదార్థాలు లేవని రిపోర్ట్ వచ్చిందని.. అది కూటమి ప్రభుత్వ నిస్పక్ష ధోరణి అని చెప్పుకొచ్చారు. కల్తీ మద్యంపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. టీడీపీ నేతలున్నా పార్టీ నుంచి ఇప్పటికే సస్పెండ్ చేశామని అన్నారు. కల్తీ మద్యాన్ని అరికట్టాలని ప్రభుత్వ సురక్ష యాప్ తీసుకొచ్చిందని తెలిపారు. యాప్ ద్వారా హోల్ గ్రామ్ నుంచి సమాచారం తెలుసుకోవచ్చని.. దీనిపై తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారన్ని ్ర÷ర్ అయ్యారు. వైసీపీ హయాంలో స్కూటర్స్‌లో మద్యం డోర్ డెలివరీ చేశారని.. నేడు నేతి బీరకాయ మాటలు చెప్పటం హాస్యాస్పదమంటూ ఎద్దేవా చేశారు. డిజిటల్ పేమెంట్స్ కే ఎక్కువ ప్రాధాన్యత అని తేల్చిచెప్పారు. ప్రభుత్వ అధికారులతో తాము మద్యం అమ్మడం లేదని స్పష్టం చేశారు. తక్కువ ధరకు లిక్కర్‌ను అన్ని నియోజకవర్గాల్లో అందిస్తున్నామని అన్నారు. బార్లలో 15 శాతం ఎక్కువ ట్యాక్స్‌తో లిక్కర్ అమ్మే దానిపై కమిటీ వేయనున్నట్లు తెలిపారు. పీపీపీ విధానంపై వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీలో మాట్లాడేవారన్నారు. చంద్రబాబు నాయకత్వంలో కుంభకోణాలు లేకుండా పాలన సాగుతోందన్నారు. తక్కువ ధరకు నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నామని చెప్పారు. అధికారుల మనోధైర్యం దెబ్బ తీసేలా వైసీపీ ప్రవర్తిస్తోందని విమర్శించారు. చట్టపరంగా పని చేసే అధికారులకు అండగా ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. వైసీపీ అధికారంలోకి వస్తామని కలలు కంటోందని ఎద్దేవా చేశారు. దళిత, బడుగు వర్గాల అధికారులే టా÷-గ్గ్ం÷ట్‌గా వైసీపీ వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్ త్వరలో కల్తీ మద్యంపై వాస్తవాలు బహిర్గతం చేస్తుందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు

# కాంగ్రెస్ మోసపూరిత విధానాలు

హైదరాబాద్:కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలను మభ్యపెట్టాలని చూశారని.. కానీ బీసీలు వాస్తవాలను తెలుసుకున్నారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చెప్పారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో వారిని మోసం చేయడం దారుణమని పేర్కొన్నారు. చెల్లని జీవోలను, ఆర్డినెన్సును రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ బంద్ కొనసాగుతోందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ బంద్‌కు మద్దతు తెలుపుతూ బస్ భవన్‌కు బయలుదేరే ముందు తెలంగాణ భవన్ వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పెద్ద డ్రామా ఆడుతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. హైకోర్టు ఇచ్చిన స్టేతో బీసీలపై కాంగ్రెస్ పార్టీ వైఖరి బట్టబయలైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసిందని ఆరోపించారు. కేవలం కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన మోసపూరిత విధానాలతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో సమస్యలు పరిష్కరించే నాథుడే కరువయ్యాడని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్నాయని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ బూటకం అని ఫైర్ అయ్యారు. మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. 'బీసీ బంద్‌లో కాంగ్రెస్, బీజేపీ పాల్గొంటున్నాయి. మొక్కుబడిగా బీసీ బంద్‌లో కాంగ్రెస్, బీజేపీ భాగస్వామ్యం కావొద్దు. బీసీలకు రాజ్యాంగ సవరణ ద్వారానే 42 శాతం రిజర్వేషన్లు వస్తాయి. బీసీ రిజర్వేషన్లు తగ్గిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి. బీసీలకు ఒక్క శాతం రిజర్వేషన్ తగ్గవద్దు' అని హెచ్చరించారు.

# ప్రశాంతంగా బిసి బంద్



**హైదరాబాద్:** ఇంటి స్థల సమస్య, ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత దర్శనం మొగులయ్యకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా నిలిచారు. శనివారం కేటీఆర్‌ను మొగులయ్య కలిశారు. ఈ సందర్భంగా తన సమస్యను మాజీ మంత్రికి వివరించారు మొగులయ్య. తాను కట్టుకున్న ఇంటి గోడలను కబ్జాదారులు కూల్చి వేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తనకు గత ప్రభుత్వం ఇచ్చిన భూమిని కాపాడి తమ కుటుంబానికి అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మొగులయ్య ఆరోగ్యం, యోగక్షేమాల గురించి కేటీఆర్ ఆరా తీశారు. కంటి చికిత్స చేయిస్తానంటూ హామీ ఇచ్చారు. కేటీఆర్‌ను కలిసిన మొగులయ్య తన కంటిచూపు మందగించిందని, చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కేటీఆర్.. మొగులయ్యకు హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ ఐ హాస్పిటల్‌లో పూర్తి చికిత్సను అందించే బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం గత ప్రభుత్వం తనకు హయత్‌నగర్ మండలంలో కేటాయించిన 600 గజాల స్థలం విషయంలో కొంతమంది వ్యక్తుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులు, కోర్టు కేసుల వివరాలను కేటీఆర్‌కు మొగులయ్య వివరించారు. తాను కట్టుకున్న గోడలను, ఇంటిని కూడా కూలగొట్టారని, కోర్టు కేసులు వేసి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు గత ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని కాపాడాలని కేటీఆర్‌ను కోరారు. అనేకసార్లు కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ తనకు పరిష్కారం దొరకలేదని, తనకు అండగా నిలవాలని మొగులయ్య కోరారు. దీనిపై స్పందించిన కేటీఆర్.. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి ఫోన్ చేసి మాట్లాడారు. సమస్యను వెంటనే పరిష్కరించి, మొగులయ్యకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను మాజీ మంత్రి కేటీఆర్ కోరారు.

# జీఎస్టీ సంస్కరణలతో దేశంలో కొనుగోళ్ల జోరు

**అనుకున్న దాన్ని మించి ప్రజలకు మేలు**

**మీడియాతో ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్**

న్యూఢిల్లీ: ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరుగుతున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాము అనుకున్న దానికన్న ఎక్కువగానే ప్రజలకు మేలు జరుగుతోందన్నారు. దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోందని చెప్పారు. జీఎస్టీ 2.0పై కేంద్రమంత్రులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టామన్నారు. అందువల్లే వినియోగదారులు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్ (ఖతాబీబత ఉనాజీ), అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో దేశమంతా పండగ వాతావరణం నెలకొందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చిన దీపావళి కానుక అని పీయూష్ గోయల్ అన్నారు. జీఎస్టీ డబుల్ ధమాకాతో మోదీ దేశప్రజల ఇంటికి లక్ష్మీదేవిని తీసుకువచ్చారన్నారు. జీఎస్టీ సంస్కరణలు అన్ని రంగాల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని..వీటితో దేశంలోని అన్ని రంగాలు లాభపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణ సమయంలో దేశంలో వినియోగం, డిమాండ్ ఎలా పెరుగుతుందనే దాని గురించి అనేక అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలో వినియోగం పెరుగుతోందని.. ఈ ఏడాది దాదాపు రూ.20 లక్షల కోట్ల అదనపు వినియోగం జరిగే అవకాశం ఉందని అన్నారు. అమెరికాకు స్మార్ట్‌ఫోన్‌లను ఎగుమతి చేయడంలో భారత్ తన పొరుగు దేశాన్ని అధిగమించిందని చైనాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇది దేశం సాధించిన అతిపెద్ద విజయమన్నారు. స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే పలు అతిపెద్ద కంపెనీలు వాటి తయారీలో దాదాపు 20శాతాన్ని భారత్‌లోనే చేపడుతున్నాయని పేర్కొన్నారు.

ఉత్తేజిత దినపత్రిక



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అందజేశారు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు అక్టోబర్ 18 శనివారం మొత్తం 16 మందికి గాను రూ. 8,53,968 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. షేక్ షానవాజ్ – Rs.. 115000 – నాగలదిన్నె, నందవరంజి. సురేంద్ర రెడ్డి %యా/హ% జి రంగ రెడ్డి – Rs.. 109660 – గురజాల (వి), నందవరంకురువ శ్రావణి W/O K రామాంజినేయులు – Rs.. 86180 – కనకవీడు పేట, నందవరంజంగం వేంకటేశ్వర్లు C/O J పార్వతి – Rs.. 71409 – గౌడ్ల వీధి, నందవరంవడ్డే హేమరాజు S/O V%చిన్నన్న – Rs. 38541 వడ్డే స్ట్రీట్, నందవరంపాతికే చిన్న వీరేష్ %S/O% పి ఈరన్న రావుRs.. 15000 – నాగలదిన్నె, నందవరన్మంత పొంపయ్య %యా/హ వీ% రామలింగప్ప – Rs. 26084 – మాల వీధి, నందవరంs. సోమేశ్వరమ్మ W/O A రాఘవరెడ్డి – Rs.. 36327 – కనకవీడు, నందవరంకాసిం బీ – Rs. 35000 – మక్కరి వీధి, నందవరంగుర్రేవోల శంకర్ రెడ్డి %S/O% భీమి రెడ్డి – Rs.. 38000 – టి సుమలగూడూర్ పి. పద్మరాగం యోహాన్ తో – Rs.. 27114 – నది కైరవడి, నందవరంజోగి సరోజా %W/O J% పులికొండ – Rs. 20524 – హాస్టల్ వీధి, నందవరంకుమ్మరి చంద్ర %S/O% పెద్ద కాసిం అన్న %C/O K% సువర్ణ – Rs.. 35000 – మెయిన్ రోడ్, నందవరంసప్పోగు ప్రవీణ కుమారి %D/o% మాద్రి అమ్ములు – Rs. 15000 – మాచపురం గ్రామం, నందవరంఇ. సుధాకర్ – Rs.. 53289 – బిసికాలనీ, నందవరంకొమ్ము యోహాను స/ఆఫ్ కె డేవిడ్ – %=ం%. 131840 – కనకవీడు (వి), నందవరంఇప్పటి వరకు 122 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ 1 కోటి 12 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఎమ్మిగనూరు నియోజకవర్గా ప్రజలు అందుకున్నారు.

# ఏసీబీ వలలో తుగ్గలి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ

**13 వేల లంచం పుచ్చుకుంటూ అడ్డంగా బుక్.**

**బిల్లు ఫైలు క్లియరెన్స్ కోసం లంచం డిమాండ్.**

**వల పన్ని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ను పట్టుకున్న ఏసీబీ అధికారులు..**

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**



దీపావళి పండుగకు ముందే తుగ్గలి ఎంపీడీవో కార్యాలయంలో అవినీతి బాంబులు పేలాయి. వరుసగా ఎక్కడో ఒకచోట ప్రభుత్వ అధికారులు ఏసీబీకి చిక్కుతున్నా కూడా అధికారుల్లో మాత్రం ఎలాంటి మార్పు రావడం లేదు. పత్తికొండ లోని పంచాయతీ రాజ్ సబ్ డివిజన్ కార్యాలయంలో లంచం తీసుకుంటూ ఓ ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ రెడ్ హ్యాండెడ్ ఏసీబీ అధికారులకు దొరికిపోయాడు. ఆర్డబ్ల్యుఎస్ ఏఈ నరేష్ తుగ్గలి ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ గా పచేస్తున్న ఏ.ఈ నరేష్ 13 వేల రూపాయలు లంచం పుచ్చుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ఎస్సీ కాలనీకి గ్రావెల్ రోడ్ బిల్లుల ఫైల్ క్లియరెన్ కోసం తుగ్గలి గ్రామానికి చెందిన ఎంపిటిసి రాజు ను ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ నరేష్ యం బుక్ రికార్డు చేయాలంటే రూ 13 వేలు డబ్బు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశాడు. అంత డబ్బు ఇచ్చుకోలేనని చెప్పినప్పటికీ వినిపించుకోకుండా డబ్బులు ఇస్తేనే రికార్డు నమోదు చేస్తానని చెప్పాడు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రోడ్డు వర్క్ చేసి ఏడాదైనా ఎం బుక్ రికార్డు చేయక న్యాయబద్ధంగా చేయాల్సిన పని అనవసరంగా సమయం గడుపుతూ వేధించినట్లు తెలుస్తోంది. దీంతో విసిగిపోయిన బాధితుడు ఆర్డబ్ల్యూఎస్ ఏఈకి డబ్బులు ఇవ్వడం ఇష్టం లేక ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. శనివారం పక్క ప్లాన్ ప్రకారం ముందుగానే తుగ్గలి ఎంపీటీసీ రాజుకు ఏసీబీ అధికారులు కరెన్సీ నోట్లకు రసాయనాలు పూసి బాధితుడు చేతికి ఇచ్చారు. ఆ కరెన్సీనోటను తీసుకెళ్లి బాధితుడు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేష్ కు అందజేశారు. వెంటనే ఏసీబీ డీఎస్పీ కృష్ణారెడ్డి బృందం,ఏఈ నరేష్ ఏసీబీ అధికారులకు అడ్డంగా చిక్కాడు. అనంతరం పట్టుబడిన అవినీతి అధికారి పై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. విషయం స్థానికంగా పెద్ద సంచలనం అయ్యింది. లంచాలకు రుచి మరిగిన అవినీతి అధికారుల వెన్నులో వణుకు మొదలయ్యింది. లంచం ఏ ఉద్యోగి డిమాండ్ చేసిన కఠిన చర్యలు తప్పవని ఏసీబీ డిఎస్పి కృష్ణారెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే తమకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారిని గోప్యంగా ఉంచుతామని ఏసీబీ అధికారులు తెలియజేశారు.

# రైతు రాఘవేంద్ర ఆత్మహత్యపై వైయస్ఆర్ కాంగ్రెస్ నాయకుల సంతాపం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



బిఎమ్మిగనూరు అక్టోబర్ 18 శనివారం పట్టణంలోని 29వ వార్డుకు చెందిన రైతు రాఘవేంద్ర (42) ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక బలవన్మరణానికి పాల్పడిన విషాద ఘటన చోటు చేసుకుంది. ఈ హృదయ విదారక ఘటనపై వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుకగారు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివ నీలకంఠ గారి ఆదేశాల మేరకు 29వ వార్డు ఇంచార్జ్ బోయ పామయ్యగారు, పట్టణ మహిళ అధ్యక్షురాలు లతారెడ్డి, 29వ వార్డు నాయకులు నరసింహులు, మునిసిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్ బుట్టా రేణుక మేడం గారి పిఎ సందీప్ ,నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు విశ్వనాధ్ రమేష్ , పట్టణ ఉపాధ్యక్షులు బి. బజారి రెడ్డి, కోటకొండ నరసింహులు, పట్టణ ప్రధాన కార్యదర్శి కోరిశెట్టి విశ్వనాధ్ గమ, పట్టణ యూత్ అధ్యక్షులు బోయ రాజు , 31వ వార్డు ఇంచార్జ్ పాల శ్రీనివాస్ రెడ్డిగారు, 3వ వార్డు ఇంచార్జ్ చేనేత మల్లిగారు, మాజీ కౌన్సిలర్ మధుబాబు గారు రైతు రాఘవేంద్ర నివాసానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా 5వ వార్డు నాయకులు ఇబ్రహీం సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ చాంద్ , సోషల్ మీడియా జిల్లా కార్యదర్శి కదిరికోట రాజ్ కుమార్ సోషల్ మీడియా సభ్యులు జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ బాలికా దినోత్సవ వార్షికోత్సవంలో పాల్గొన్న

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి, ఎమ్మెల్యే గౌరు.చరిత రెడ్డి, ఏపీఈడబ్ల్యుఐడిసి డైరెక్టర్- జి.నాగముని**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు అక్టోబర్ 18:**



జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని, స్థానిక సునయన ఆడిటోరియం నందు నిర్వహించిన అంతర్జాతీయ బాలికల దినోత్సవ వారోత్సవాలలో చివరి రోజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి (ఐఏఎస్) పాణ్యం ఎమ్మెల్యే గౌరు.చరిత రెడ్డి, ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ జి.నాగముని లు హాజరు కావడం జరిగినది. ఈ కార్యక్రమమును ఉద్దేశించి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి, పాణ్యం ఎమ్మెల్యే–గౌరు.చరిత రెడ్డి, ఏపీఈడబ్ల్యుఐడిసి డైరెక్టర్– జి.నాగముని లు మాట్లాడుతూ సమాజంలో బాలికల పట్ల జరుగుతున్న అసమనతలను మరియు వారి హక్కులను బాలికల విద్య ద్వారానే రూపుమాపడానికి సాధ్యమవుతుందని అందుకని ఈ సంవత్సరం కూడా నేనే అమ్మాయి నేనే నడిపించే మార్పు అనే నినాదంతో ముందుకు సాగాలని ఎ ి ల ు ఎ ్ ు ని చ ా ు ం ్ ు . బాలికల పట్ల జరుగుతున్న అనేక అసమానతలుగాని, వివక్షత గాని, రక్షణగాని వారి యొక్క హక్కులను, విద్య, వైద్య పోషణ మొదలైన వాటిని పరిరక్షించి వారిని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించే విధంగా మనమందరము కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈరోజు ఆడపిల్ల అంటే భారం అనుకునే రోజులు పోయాయని ఈరోజు అన్ని రంగాల్లో విద్య, వైద్య, వైజ్ఞానిక, పరిశోధన మొదలైన అన్ని రంగాల్లో బాలికలు ముందు వరుసలో ఉన్నారని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఒక కుటుంబంలో చదువుకున్న మహిళ ఉంటే ఆ కుటుంబం అంతా విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దడానికి మహిళనే ప్రధానమైన కారణం అవుతుందని, మరియు బాలికలే ఈ సృష్టికి మూలం మరియు వారే జగతికి వెలుగని తెలియజేయడం జరిగింది. ప్రతి ఒక్కరూ "భేటీ బచావో – బేటి పడావో" అనే నినాదంతో బాలికలను కాపాడాలని

పిలుపునిచ్చారు. ఈ అంతర్జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి– విజయ, సిడిపిఓ– శారద, సీఐ– విజయలక్ష్మి, సిపిఓ– భారతి, డిఎంహెచ్వో– శాంతికళ, డిఫెన్స్ కౌన్సిల్– సులోచన, అబ్జర్వేషన్ హోం సూపరింటెండ్– హుసేన్ బాషా, సిడబ్ల్యుసి చైర్ పర్సన్– జుబేదా బేగం, అంగన్వాడి వర్కర్స్, సూపర్వైజర్స్, స్వర్గీయ దామోదరం సంజీవయ్య అనాధ వసతి నిలయం బాలికలు, వివిధ పాఠశాలల బాలికలు, ప్రభుత్వ అధికారులు పాల్గొని, జయప్రదం చేయడం జరిగింది.

# ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి వైసీపీ ఓర్వలేక పోతుంది.



ప్రజలు నమ్మి గత వైసిపి ప్రభుత్వాన్ని గెలిపిస్తే కనీసం ప్రజల ముఖాన్ని చూడడానికి కూడా ఇష్టపడని వ్యక్తులు అభివృద్ధి అంటే ఆమడ దూరంలో ఉన్న వైసిపి నాయకులు కౌన్సిలర్లు వార్డులలో రచ్చబండ కార్యక్రమం చేయడము సిగ్గుచేటు.ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి వైసీపీ ఓర్వలేక పోతుంది. పీపీపీ విధానం ప్రగతికి సోపానం.టీడీపీ పట్టణ ఆర్గనైజింగ్ సెక్రెటరీ.

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు అక్టోబర్ 18 శనివారం పట్టణంలోని టిడిపి9వ వార్డు ఇంచార్జ్ కటారి రాజేంద్ర. 9వ వార్డు అధ్యక్షులు ఇబ్రహీం కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఎమ్మిగనూరులో వైసిపి ఓర్వలేకపోతుందని కటారి రాజేంద్ర. ఇబ్రహీం పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ వైసీపీ ఉనికి కాపాడుకునేందుకు వార్డుల్లో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని దీన్ని ప్రజలు ఎవరు స్వీకరించడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. తమ వార్డులో రాజరత్నం. మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ ఆహమ్మద్. రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. పీపీపీ విధానంతో మెరుగైన అవకాశాలు వస్తాయని, త్వరగా కాలేజీలు నిర్మాణం పూర్తవుతాయన్నారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం తగ్గుతుందని, విద్యార్థులకు ఎక్కువ ఎంబిబిఎస్ సీట్లు, పీజీ సీట్లు లభిస్తాయి అన్నారు. ఇది తెలుసుకోకుండా రాజరత్నం నజీర్ మెడికల్ కాలేజీలు కార్యకర్తలు అప్పగించడం వంటి మాటలు మాట్లాడడం సరికాదన్నారు. మీ పబ్బం గడపడానికి చేస్తున్న ప్రయత్నాలు పట్టణ ప్రజలు ఎవరు నమ్మరు అన్నారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు నాయకులు కార్యకర్తలు. ఆజి. రఘు. కాజా. గుడ్ సాబ్. జాను. ప్రవీణ్. రాహుల్,అనిల్ కృష్ణ,లక్ష్మన్న,ఫాకియా. సాదిక్. పాల్గొన్నారు

# పట్టణంలో అనుమతులు లేకుండా టపాసులు నిలువ ఉంచితే కఠిన చర్యలు.. సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి.

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి అక్టోబర్ 18 :**




నందికొట్కూరు పట్టణంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా అటువంటి వారి పై ప్రేలుడు పదార్థాల చట్టం, ఐపిసి సెక్షన్స్ ప్రకారం చర్యలు తప్పవని నందికొట్కూర్ అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి శనివారం తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో టపాసుల విక్రయాలు జరిగే ప్రాంతాలలో పలు జాగ్రత్తలు విక్రయ దారులు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన విక్రయ దారులకు పలు సూచనలు చేశారు. ఈ సంధర్భంగా సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. ప్రమాదాలకు తావులేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విక్రయించాలని విక్రయదారులకు పోలీసులు తెలియజేయాలన్నారు.

చట్టం నిబంధనలునిబంధనలు పాటించాలన్నారు. కేటాయించిన ప్రదేశాలలోనే దుకాణాలు ఏర్పాటు చేసుకుని టపాసుల విక్రయాలు చేయాలన్నారు.

నీరు ఇసుక తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. చిన్న పిల్లలను విక్రయాల పనుల్లో ఉంచుకోరాదన్నారు. లైసెన్స్ లు కల్గిన దుకాణదారులు మాత్రమే బాణసంచా విక్రయాలు చేయాలన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా దీపావళి మందు గుండు సామాగ్రి కలిగి ఉన్నా, తయారుచేసినా

లేదా అనధికార ప్రదేశాలలో నిల్వ ఉంచినా , విక్రయాలు జరిపినా అటువంటి వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

టపాసుల దుకాణాల వద్ద అగ్నిమాపక సంబందించిన వాటిని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో పని చేసి దీపావళి పండుగ ఘనంగా నిర్వహించే విధంగా చర్యలు కోవాలన్నారు. దీపావళి పర్వదినం రోజున పట్టణ ప్రజలు ఆనందంగా జరుపుకోవాలన్నారు.

టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఏసీబీ వలలో తుగ్గలి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్**



: దీపావళి పండుగకు ముందే తుగ్గలి ఎంపీడీవో కార్యాలయంలో అవినీతి బాంబులు పేలాయి. వరుసగా ఎక్కడో ఒకచోట ప్రభుత్వ అధికారులు ఏసీబీకి చిక్కుతున్నా కూడా అధికారుల్లో మాత్రం ఎలాంటి మార్పు రావడం లేదు. పత్తికొండ లోని పంచాయతీ రాజ్ సబ్ డివిజన్ కార్యాలయంలో లంచం తీసుకుంటూ ఓ ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ రెడ్ హ్యాండెడ్ ఏసీబీ అధికారులకు దొరికిపోయాడు. ఆర్డబ్ల్యుఎస్ ఏఈ నరేష్ తుగ్గలి ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ గా పచేస్తున్న ఏ.ఈ నరేష్ 13 వేల రూపాయలు లంచం పుచ్చుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ఎస్సీ కాలనీకి గ్రావెల్ రోడ్ బిల్లుల ఫైల్ క్లియరెన్ కోసం తుగ్గలి గ్రామానికి చెందిన ఎంపిటిసి రాజు ను ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ నరేష్ యం బుక్ రికార్డు చేయాలంటే రూ 13 వేలు డబ్బు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశాడు. అంత డబ్బు ఇచ్చుకోలేనని చెప్పినప్పటికీ వినిపించుకోకుండా డబ్బులు ఇస్తేనే రికార్డు నమోదు చేస్తానని చెప్పాడు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రోడ్డు వర్క్ చేసి ఏడాదైనా ఎం బుక్ రికార్డు చేయక న్యాయబద్ధంగా చేయాల్సిన పని అనవసరంగా సమయం గడుపుతూ వేధించినట్లు తెలుస్తోంది. దీంతో విసిగిపోయిన బాధితుడు ఆర్డబ్ల్యూఎస్ ఏఈకి డబ్బులు ఇవ్వడం ఇష్టం లేక ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. శనివారం పక్క ప్లాన్ ప్రకారం ముందుగానే తుగ్గలి ఎంపీటీసీ రాజుకు ఏసీబీ అధికారులు కరెన్సీ నోట్లకు రసాయనాలు పూసి బాధితుడు చేతికి ఇచ్చారు. ఆ కరెన్సీనోటను తీసుకెళ్లి బాధితుడు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేష్ కు అందజేశారు. వెంటనే ఏసీబీ డీఎస్పీ సోమన్న బృందం,ఏఈ నరేష్ ఏసీబీ అధికారులకు అడ్డంగా చిక్కాడు. అనంతరం పట్టుబడిన అవినీతి అధికారి పై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. విషయం స్థానికంగా పెద్ద సంచలనం అయ్యింది. లంచాలకు రుచి మరిగిన అవినీతి అధికారుల వెన్నులో వణుకు మొదలయ్యింది. లంచం ఏ ఉద్యోగి డిమాండ్ చేసిన కఠిన చర్యలు తప్పవని ఏసీబీ డిఎస్పి సోమన్న హెచ్చరించారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే తమకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారిని గోప్యంగా ఉంచుతామని ఏసీబీ అధికారులు తెలియజేశారు.




# ఆరోగ్యకర జీవితానికి స్వచ్ఛమైన గాలి అవసరం

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ అక్టోబర్ 18**

ఆరోగ్యకరమైన జీవితానికి స్వచ్ఛమైన గాలి అవసరమని మండల పరిపాలన అధికారి శ్రీనివాసులు, సి.బెళగల్ పంచాయతీ కార్యదర్శి శ్యామలమ్మ అన్నారు. శనివారం సి.బెళగల్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి శ్యామలమ్మ అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులతో కలిసి స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛమైన గాలి ఆరోగ్యకరమైన జీవితంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాయు కాలుష్యాన్ని అరికట్టి, ప్రకృతిని కాపాడుకుందాం అని, చెట్లను పెంచడం ద్వారా గాలి నాణ్యత పెరుగుతుందని తద్వారా ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించుకోవచ్చని తెలిపారు. పెరుగుతున్న కాలుష్యంపై ప్రజల ఆరోగ్యాలపై ప్రభావం చూపిస్తుందని కాలుష్యంపై ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలని, ప్రతి శ్వాసకు స్వచ్ఛమైన గాలి అవసరమని, స్వచ్ఛమైన గాలి మన హక్కుని తెలిపారు. అనంతరం ప్లాస్టిక్ వాడకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం తడి చెత్త, పొడి చెత్త మరియు వాటి నుంచి తయారయ్యే కృత్రిమ ఎరువుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ వెంకటరమణ, ఉపాధి హామీ సిబ్బంది, కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కోన వెంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ అక్టోబర్ 18**



సి.బెళగల్ మండల పరిధిలోని క్రిష్ణ దొడ్డి గ్రామ కొండపై వెలసిన శ్రీ కోన వెంకటేశ్వర స్వామికి శనివారం పూజారులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. శనివారం స్వామివారికి ప్రియమైన రోజు కావడంతో కొండపై ఆలయంలోని భూదేవి, అలివేలిమంగమ్మ సమేత శ్రీ కోన వెంకటేశ్వర స్వామి మూల విగ్రహాలకు అభిషేక పూజలతో పాటు ప్రత్యేక పుష్ప, పత్రాలతో అలంకరించి పూజా కార్యక్రమాలను చేపట్టారు. చిన్న తిరుపతిగా పేరున్న కృష్ణదొడ్డిలోని శ్రీ కోన వెంకటేశ్వరస్వామికి పూజా కార్యక్రమాలలో స్థానిక గ్రామస్తులతో పాటు సి.బెళగల్, బురాన్ దొడ్డి, పులకుర్తి, క్రిష్ణదొడ్డి, పోలకల్ ఇనగండ్ల గ్రామాలకు చెందిన భక్తులు కొండపైకి చేరి స్వామివారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించుకున్నారు. శ్రీ కోన వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం వల్ల అనుకున్న కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకమని భక్తులు తెలిపారు. నిర్వాహకులు కొండపై అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఉత్తేజిత దినపత్రిక

# కొణిదెల గ్రామంలో క్రీడాకారులకు దుస్తుల పంపిణి






**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు అక్టోబర్ 18 :**

నందికొట్కూరు మండల కొనిదేల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ఈ విద్యా సంవత్సరం లో క్రీడలు త్వరలో ప్రారంభం కానున్న సందర్భంగా శనివారం బాల బాలికలకు రూ 20,వేల విలువైన క్రీడాదుస్తులు దాతలు1988-89 బ్యాచ్ అడ్వకేట్ కొంగర వెంకటేశ్వర్లు మరియూ మైన్స్ ఓనర్ మల్లిపోగు చిట్టెన్న అందజేశారు. ఈ సందర్భంగా అడ్వొకేట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మా బాల్యంలో క్రీడలకు ప్రభుత్వం సహకారం ఉండేది కాదు విద్యార్థులమంతా తలకు ఒక్కరూపాయ జమ చేసుకొని క్రీడ వస్తువులు కొనుగోలు చేసుకుని వారమన్నారు. ఇప్పుడు ప్రభుత్వం అన్ని వసతులు కల్పించినప్పటికీ విద్యార్థులు సెల్ ఫోన్ కు పరిమితమయ్యారు అని తెలిపారు. అనంతరందాతలు మల్లిపోగు చిట్టన్న మాట్లాడుతూ జిల్లాలో స్వచ్ఛ పాఠశాల గా ఎంపికై జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డ్ తీసుకున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాల కొరకు నా వంతుగా ఎల్లప్పుడూ తమ సహకారాన్ని అందిస్తామని అన్నారు. ప్రధానోపాధ్యాయులు శ్రీరామచంద్రమూర్తి దాతల సహకారాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు శాలు, పుల్లయ్య, కొంగర నవీన్, వ్యాయామ ఉపాధ్యాయుడు స్వామిదాస్ రవికుమార్, స్టాఫ్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, గైడ్ కెప్టెన్ సిల్వియా రేచల్ సీనియర్ టీచర్లు దేవప్రకాశ్, రఫీ అహ్మద్ ఆనందరావు, శేషన్న,లక్ష్మీనారాయణ, డేవిడ్, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల సేకరణను విజయవంతం చేద్దాం

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్అక్టోబర్ 18**



ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రవేట్ పరం చేయకుండా నిరసిస్తూ చేపడుతున్న కోటి సంతకాల సేకరణను సి.బెళగల్ మండలంలో విజయవంతం చేయాలని రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, మాజీ కూడా చైర్మన్, కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం సి.బెలగల్ మండలంలోని వైయస్సార్సీపి సర్పంచులు, నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హాయంలో మంజూరైన 17 మెడికల్ కళాశాలలో ఏడు నిర్మాణాలు పూర్తి కాగా, మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయని, ఎంతోమంది పేద విద్యార్థులకు వైద్య కళాశాలలు అనువుగా ఉండేలా, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణాలు ద్వారా మెరుగైన వైద్యం ప్రజల అందించాలని ఉద్దేశంతో నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కళాశాలల నిర్మాణం చేపట్టారని, ప్రస్తుత కూటమిప్రభుత్వం వీటిని ప్రైవేట్ పరం చేయడానికి కుట్ర చేస్తోందని, ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరిస్తూ కోటి సంతకాల సేకరణను విజయవంతం చేయాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం సి.బెలగల్ మండలంలోని గ్రామాలలో గ్రామ కమిటీలు, గ్రామ అనుబంధ విభాగాల కమిటీలు ఏర్పాటుపై నాయకులతో చర్చించారు.

# వేదన్స్ మొదటి పుట్టినరోజు వేడుకల్లో గౌరు

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు అక్టోబర్ 18:**



నందికొట్కూరు పట్టణంలోని 22వార్డ్ కు చెందినమాజీ కౌన్సిలర్ శాంత రాజు,మాజీ ఎంపిటిసి సరోజమ్మ, మనుమడు వేదాన్స్ మొదటి పుట్టినరోజు, కేశఖండనకు శనివారం నందికొట్కూరు నియోజకవర్గ ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి, మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి చిరంజీవి వేదన్స్ కు ఆశీస్సులు అందించి ఆశీస్సులు అందించిశుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో టీడీపీ సీనియర్ నాయకులు నిమ్మకాయల మోహన్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నిమ్మకాయల రాజు,మేకల శేషన్న, 22వార్డ్ టీడీపీ నాయకులు కాటేపోగు నాగ సురేష్, అశోక్, వెంకటేష్, అడివప్ప, నాగేశ్వరావు, చిన్న వంశీ, తదితరులు పాల్గొన్నారు

# బిఈడి కళాశాలాల పై చర్యలు తీసుకోవాలి

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు అక్టోబర్ 18 :**




ఏపీ విద్యార్థులు కళాశాలలను సంప్రదిస్తే వివిధ కారణాలు తెలియజేస్తున్నందున నందికొట్కూరు పట్టణంలోని బీడీ కళాశాలపై విద్యాశాఖ ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతు రాయలసీమ యూనివర్సిటీ అనుబంధ నందికొట్కూరు నియోజకవర్గంలో ఉన్న బీఈడీ కళాశాలలో అవినీతి అక్రమాలను అరికట్టి నిబంధనలను ఉల్లంఘిస్తున్న బీఈడీ కళా శాలలను తక్షణమే సీజ్ చేయాలని అన్నారు. అదేవిధంగా యూనివర్సిటీ నిబంధనలు, ఎన్సీటీఈ నిబంధనలు తుంగలో తొక్కి, నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తూ

ఇతర రాష్ట్ర విద్యార్థులకు అడ్మిషన్ ఇచ్చి ఒక్కొక్కటి దగ్గర దాదాపు లక్షలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. రేకుల షెడ్డు, లీజు పూర్తయిన భవనాల్లో కళాశాలలు తరగతుల నిర్వహిస్తూ, నాన్ టీచింగ్ తో పరీక్ష లకే పరిమితం చేస్తూ, కళాశాల ఫీజుల కంటే అదనంగా చూచి రాతల కోసం ఫీజులు వసూలు చేసి, యాజమాన్యాలు చూచిరాతలను ప్రోత్సహి స్తున్నారని అన్నారు. భరత్ అనే నేను ఉపాధ్యాయులతో అవగాహన లేని విద్య బోధన చేస్తున్న విద్యాశాఖ ఉన్నత అధికారులు నిమ్మక్క మీద వచ్చినట్టు వివరిస్తున్నారని అన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఆంధ్ర విద్యార్థి సంఘం నాయకులు రాఘవేంద్ర, రాజా శేఖర్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓలాకు ఊహించని షాక్..



నిబంధనలు ఉల్లంఘించినట్లు పేర్కొంటూ ప్రముఖ ఎలక్ట్రిక్ స్కూటర్ల తయారీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ సంస్థకి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ వార్నింగ్ లెటర్ పంపించింది. ఈ క్రమంలో ఓలా కంపెనీ షేర్లు భారీగా పడిపోతున్నాయి. ఉదయం మార్కెట్లు ఆరంభమైన కొద్ది సమయానికి 5 శాతానికిపైగా నష్టపోయింది.

ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్‌కు ఊహించని షాక్ తగిలింది. నిబంధనలు ఉల్లంఘించినట్లు పేర్కొంటూ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా వార్నింగ్ లెటర్ పంపించింది. నిబంధనలు ఉల్లంఘించినట్లు హెచ్చరిక లేఖ వచ్చిన ట్లు వార్తలు బయటకు రావడంతో ఓలా కంపెనీ షేర్లు భారీగా పడిపోతున్నాయి. ఒక దశలో 5 శాతం మేర క్షీణించాయి. మధ్యాహ్నానికి కాస్త కోలుకుని రూ. 77 వద్ద ట్రేడింగ్ అవుతున్నాయి. వార్నింగ్ లెటర్ వివరాలు తెలుసుకుందాం.

సాధారణంగా ఏ కంపెనీ అయిన అన్ని ప్రణాళికల వివరాలను ముందుగానే ఎక్స్ఛేంజీలకు తెలియజేయాల్సి ఉంటుంది. కానీ ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ సీఈఓ భవీశ్ అగర్వాల్ తన రిటైల్ స్టోర్ల సామర్థ్యాన్ని 4 రెట్లు పెంచుతున్నట్లు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ముందుగానే వెల్లడించారు. తమ కస్టమర్లకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రస్తుతం 800 ఉన్న స్టోర్ల సంఖ్యను 4000కు పెంచుతున్నట్లు తెలిపారు. ఒకేసారి 3200 స్టోర్లను తెరుస్తున్నట్లు 2024, డిసెంబర్ 2, ఉదయం 9.58 గంటల ప్రాంతంలో ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆ తర్వాత స్టాక్ ఎక్స్ఛేంజీలకు మధ్యాహ్నం 1.36 గంటల నుంచి 1.41 గంటల సమయంలో అందించినట్లు సెబీ తెలిపింది.

మార్కెట్ రెగ్యులేటర్ నియమాల ప్రకారం స్టాక్ మార్కెట్‌లో లిస్టయిన సంస్థలకు సంబంధించిన అన్ని కార్యక్రమాలు, ప్రణాళికలు ఇతర సమాచారాన్ని ఏ సందర్భాల్లోనైనా బహిర్గతం చేసే ముందే స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలపాల్సి ఉంటుంది. కానీ ఓలా మాత్రం స్టోర్ల ఓపెనింగ్ సమాచారాన్ని మొదట బహిర్గతం చేసి ఆ తర్వాత ఎక్స్ఛేంజీలకు తెలిపిందని సెబీ వార్నింగ్ లెటర్‌లో పేర్కొంది. రెగ్యులేటర్ నిబంధనలు పాటించడంలో ఓలా విఫలమైందని పేర్కొంది. నిబంధనలు ఉల్లంఘనల్ని తీవ్రంగా పరిగణించి హెచ్చరిక లేఖ జారీ చేసినట్లు తెలిపింది. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూసుకోవాలని హెచ్చరించింది. సెబీ లేఖపై స్పందించిన ఓలా.. హెచ్చరికల కారణంగా ఆర్థికపరమైన చిక్కులేమీ ఉండవని తెలిపింది. ఈ వివరణతో షేర్లు కోలుకున్నాయని చెప్పవచ్చు.

ఓలా షేరు ధర..

మధ్యాహ్నం 2 గంటల సమయంలో 1.34 శాతం నష్టంతో రూ.78.10 వద్ద ట్రేడింగ్ అవుతోంది. ఒక దశలో ఇంట్రాడే కనిష్ఠ స్థాయి రూ. 75.16 స్థాయికి పడిపోయింది. ఆ తర్వాత ఓలా ప్రకటనతో కాస్త కోలుకుంది. ఓలా ఆల్ టైమ్ హై స్థాయి రూ. 157 వద్ద ఉండగా.. ఆల్ టైం కనిష్ఠ స్థాయి రూ. 66.66 వద్ద ఉంది.

# వాహనదారులు మద్యం సేవించి నడిపితే ప్రమాదాలు తప్పవు.. ఎస్సై చంద్రశేఖర్



**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి అక్టోబర్:18- :**

వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ప్రమాదంలో పడడం జరుగుతుందని ఎస్సైచంద్రశేఖర్ తెలిపారు. శనివారం రాత్రి కర్నూల్ రోడ్డులో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నగర్ కాలనీ సమీపంలో వైయస్సార్ సర్కిల్ వద్ద వద్ద ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు. నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాల మేరకు ఆత్మకూరు డిఎస్పి సూచనలతో పట్టణంలో వాహనాలను తనిఖీ చేయడం జరిగిందని అన్నారు ఈ సందర్భంగా ఎస్సై చంద్రశేఖర్ మాట్లాడుతూ మద్యం సేవించడం వలన వాహనదారులు, ఎదురుగా వచ్చే వారికి ప్రమాదం తప్పదన్నారు. 15 వాహనముల సరియైన పత్రాలు లేని జరిమానా విధించినామని పేర్కొన్నారు. టాక్స్ కట్టకుండా ఫిట్నెస్ లేకుండా బీమా పత్రాలు పొల్యూషన్ సర్టిఫికెట్. పర్మిట్ లను వాహనమునకు సంబంధించి అన్ని పత్రాలను వాహనం వెంట పెట్టుకోవాలని వారు పేర్కొన్నారు. ఎవరైతే టాక్స్ కట్టకుండా రోడ్డుపై వాహనములను తిప్పిన వారి వాహనములకు 200% అపరాద పన్నుతో టాక్స్ కట్టవలసి ఉంటుందని తెలిపారు. అదేవిధంగా వ్యక్తిగతంగా వాడే ద్విచక్ర వాహనములు మరియు కార్లు వాటి కాల పరిమితి మొదట తీసుకున్న సంవత్సరం నుండి 15 సంవత్సరముల వరకు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది స్పెషల్ పార్టీ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రూ.25 వేలు పొందే ఛాన్స్!




ఆదాయపు పన్ను శాఖ కీలక ప్రకటన చేసింది. సెక్షన్ 87ఏ ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ ఐటీఆర్ ఫామ్స్ అప్డేట్ చేసినట్లు తెలిపింది. దీని ద్వారా రూ.25 వేల వరకు ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసుకునే అవకాశం లభించినట్లయింది.

ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 87ఏ కింద ట్యాక్స్ రిబేట్ పొందేందుకు అర్హత ఉన్న ట్యాక్స్ పేయర్లకు శుభవార్త అందించింది ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం. ఎవరైతే జులై 5, 2024 తర్వాత ట్యాక్ రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు అవకాశం కోల్పోయారో వారికి మరో అవకాశం లభించింది. బాంబే హైకోర్టు ఆదేశాల మేరకు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు సీబీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. సెక్షన్ 87ఏ కింద ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు జనవరి 15, 2025 వరకు అవకాశం ఇచ్చింది. ఇప్పుడు ఐటీఆర్ ఫామ్స్ 2, 3లో అప్డేట్ చేసిన ఎక్సెల్ యుటిలిటీలను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ద్వారా ఆర్థిక సంవత్సరం 2023-24కు సంబంధించిన సెక్షన్ 87ఏ రిబేట్ కోసం క్లెయిమ్ చేసుకోవచ్చు. అలాగే యుటిలిటీలు సైతం త్వరలోనే అందుబాటులోకి వస్తాయని తెలిపింది. ఈ మేరకు సోమవారమే ఓ ప్రకటన జారీ చేసింది. కొత్త సదుపాయం ప్రకారం ఐటీఆర్ ఎక్సెస్ యుటిలిటీలో మాన్యువల్‌గా ట్యాక్స్ రిబేట్ కాలమ్ ఎడిట్ చేసుకోవచ్చు. ఆ తర్వాత ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసినట్లు వాలిడేట్ చేయాల్సి ఉంటుంది. అర్హత కలిగిన ట్యాక్స్ పేయర్లందరూ సెక్షన్ 87ఏ కింద రిబేట్ క్లెయిమ్ చేసుకోవచ్చు. వారు బిలెటెడ్ ఐటీఆర్ లేదా రివైజ్డ్ ఐటీఆర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ ఇ-ఫైలింగ్ ఐటీఆర్ పోర్టల్ ద్వారా ఫైల్ చేసిన ఐటీఆర్‌ని ప్రాసెస్ చేసేందుకు %ఎమీ% ఆధారిత యుటిలిటీ అనేది బ్యాకెండ్‌లో సాయం చేస్తుందని పన్ను నిపుణులు చెబుతున్నారు. స్వల్ప కాలిక మూలధన లాభాలు వంటి ప్రత్యేక ఆదాయం ఉన్నట్లయితే సెక్షన్ 87ఏ పన్ను రాయితీని క్లెయిమ్ చేసేందుకు ఎక్సెస్ ఐటీఆర్ యుటిలిటీలో రిబేట్ కాలమ్‌ను మాన్యువల్‌గా సవరించడం మాత్రమే పరిష్కారంగా సూచిస్తున్నారు. ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం జనవరి 7వ తేదీన ఐటీఆర్ ఫామ్స్ ఐటీఆర్-2, ఐటీఆర్- 3 అప్డేట్ చేసినట్లు తెలిపింది. అయితే హెచ్‌టీఎంఎల్ యుటిలిటీ అందుబాటులోకి రాకపోవడంతో సెక్షన్ 87ఏ కింద రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు ఇంకా అనుమతించడం లేదని పలువురు ట్యాక్స్ పేయర్లు ఫిర్యాదులు చేస్తున్నారు. ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు జనవరి 15, 2025 వరకే అవకాశం ఉంది. ఇప్పటికే వారం గడిచి పోయిన క్రమంలో మళ్లీ ఆందోళన నెలకొంది. హెచ్‌టీ ఎంఎల్ యుటిలిటీ అందుబాటులోకి తీసుకురాకపోవ డంపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# ఇప్పుడు 1 షేరుకు 1 షేరు ఉచితం..

ఫైనాన్స్ సెక్టార్ కి చెందిన స్మాల్ క్యాప్ కేటగిరి స్టాక్ అయిన క్యాపిటల్ ట్రేడ్ లింక్స్ లిమిటెడ్ కి చెందిన బోర్డు అఫ్ డైరెక్టర్స్ తమ షేర్ హోల్డర్స్ కి 1:1 రేషియోలో



బోనస్ షేర్ల జారీకి ఆమోదం తెలుపడం జరిగింది.

స్మాల్ క్యాప్ కేటగిరి ఫైనాన్స్ సెక్టార్ కంపెనీ క్యాపిటల్ ట్రేడ్ లింక్స్ లిమిటెడ్ తమ షేర్ హోల్డర్లకి ఆఫర్ ప్రకటించింది. ఇటీవలే సమావేశమైన కంపెనీ బోర్డు అఫ్ డైరెక్టర్లు బోనస్ షేర్ల జారీ చేసేందుకు ఆమోదం తెలుపారు. ఒక షేరు కలిగి ఉన్న వారికి మరో షేరు ఉచితంగా అందిస్తామని తెలిపారు. మరోవైపు ఈ కంపెనీ స్టాక్ గత ఐదేళ్లలోనే హైరిటర్న్ అందించింది. ఏకంగా 1000 శాతానికిపైగా పెరిగింది. ఒక్కసారి లక్ష రూపాయలు పెట్టిన వారికి ఏకంగా రూ.10 లక్షలకుపైగా అందించింది.

కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం 1:1 రేషియోలో బోనస్ షేర్లు అందించేందుకు కంపెనీ బోర్డు సిఫార్స్ చేసింది. దీని అర్థం రికార్డు తేదీ నాటికి రూ. 1 ఫేస్ వ్యాల్యూ గల ఒక ఈక్విటీ షేరు తమ డీమ్యాట్ ఖాతాలో కలిగి ఉన్నవారికి రూ. 1 ఫేస్ వ్యాల్యూ గల మరో ఈక్విటీ షేరును బోనస్ రూపంలో ఉచితంగా జారీ చేయనున్నారు. ఇక ఈ బోనస్ షేర్ల జారీకి అర్హులైన షేర్ హోల్డర్లను నిర్ణయించేందుకు అవసరమైన రికార్డు తేదీని త్వరలోనే ప్రకటిస్తామని కంపెనీ తమ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ తెలిపింది. స్టాక్ మార్కెట్ చివరి ట్రేడింగ్ సెషన్‌లో క్యాపిటల్ ట్రేడ్ లింక్స్ షేరు ధర 1.98 శాతం లాభంతో రూ. 40.64 వద్ద స్థిరపడింది. ఈ షేరు 52 వారాల గరిష్ఠ ధర రూ. 65.65 వద్ద ఉండగా.. కనిష్ఠ ధర రూ. 32.51 వద్ద ఉంది. గత వారం రోజుల్లో ఈ షేరు 9 శాతం నష్టపోయింది. గత నెల రోజుల్లో ఈ షేరు 15 శాతం నష్టపోయింది. గత ఆరు నెలల్లో 6 శాతం నష్టపోయింది. గత ఏడాది కాలంలో ఈ షేరు 15 శాతం నష్టాన్ని మిగిల్చిం ది. అయితే గత ఐదేళ్లలో 1061 శాతం లాభా న్ని తమ వాటాదారులకు అందించింది. దీంతో లక్ష రూపాయల పెట్టుబడి రూ.11.61 లక్షలకు పైగా అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 261.64 కోట్లుగా ఉంది.

# నెల జీతం ఫ్రీగా పొందొచ్చు.. ఫిబ్రవరి 15 వరకే గడువు!

ఉద్యోగులకు ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ఈపీఎఫ్ఓ మరోసారి అవకాశం కల్పించింది. ఈఎల్ఐ స్కీమ్ ద్వారా నెల జీతం ఉచితంగా పొందవచ్చు. ఇందుకు యూఏఎన్ యాక్టివేషన్ గడువును మరోసారి పొడిగించింది. ఫిబ్రవరి 15వ తేదీ వరకే అవకాశం ఉంటుంది. మరి వెంటనే మీ యూఏఎన్ యాక్టివేట్ చేసుకోండి. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ మరోసారి కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తోన్న ప్రోత్సాహకాలను అర్హులైన వారికి చేర్చేందుకు మరోసారి అవకాశం కల్పించింది. యూఏఎన్ యాక్టివేషన్, బ్యాంక్ ఖాతాతో ఆధార్ లింక్ సంబంధించిన గడువును మరోసారి పొడిగించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కొత్తగా ఉద్యోగంలో చేరిన వారికి కేంద్ర ప్రభుత్వం ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ (%జుూ×%) ద్వారా కల్పిస్తోన్న ప్రోత్సాహల కోసం సదరు అర్హులైన ఉద్యోగులు తమ యూఏఎన్ యాక్టివ్‌లో ఉంచుకోవాలని కోరింది. యూఏఎన్ యాక్టివేషన్ కోసం మరో అవకాశం ఇచ్చింది. యూఏఎన్ యాక్టివేషన్ గడువును ఫిబ్రవరి 15, 2025 వరకు పొడిగించింది. యూఏఎన్ యాక్టివేషన్, బ్యాంక్ అకౌంట్ ఆధార్ సీడింగ్ గడువు ఇప్పుడు ఫిబ్రవరి 15 వరకు ఉంటుంది. ఆలోపు యాక్టివేట్ చేసుకున్న వారికి ఈపీఎఫ్ఓ ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ ద్వారా ఆర్థిక సాయం లభిస్తుంది. ఈ స్కీమ్ ద్వారా కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఉద్యోగంలో చేరిన వారికి ఒక నెల జీతం ప్రోత్సాహకంగా అందిస్తోంది. ఈ మేరకు గడువు పొడిగిస్తున్నట్లు ఫిబ్రవరి 2, 2025 రోజునే కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన మంత్రిత్వ శాఖ ఓ సర్క్యులర్ జారీ చేసింది. కంపెనీల యాజమాన్యాలు ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరింది. అర్హులైన వారికి ఈఎల్ఐ బెనిఫిట్స్ లభించేలా యూఏఎన్ యాక్టివేట్ చేసేందుకు కృషి




చేయాలని కోరింది.

ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకాన్ని బడ్జెట్ 2024లోనే ప్రకటించింది కేంద్ర ప్రభుత్వం. ఇందులో రెండు కేటగిరీలో ఉంటుంది. స్కీమ్ ఏ ద్వారా కొత్తగా ఉద్యోగంలో చేరిన వారికి ఒక నెల శాలరీ ఆర్థిక సాయం అందిస్తారు. స్కీమ్ బీ ద్వారా తయారీ రంగంలోని కంపెనీలు కొత్తగా ఉద్యోగాలు కల్పిస్తే వాటికి ప్రోత్సాహకాలు ఇస్తారు. స్కీమ్ సీ ద్వారా అదనపు ఉద్యోగాలు కల్పించిన కంపెనీలకు ప్రోత్సాహకాలు కల్పిస్తారు.

అవర్ సర్వీసెస్ సెలెక్ట్ చేయాలి. ఆ తర్వాత ఫర్ ఎంప్లాయీస్ ఆప్షన్ ఎంచుకోవాలి. తర్వాత మెంబర్ యూఏఎన్ లేదా ఆన్‌లైన్ సర్వీసెస్ పై క్లిక్ చేయాలి. కొత్త పేజీ వస్తుంది. అందులోని ఇంపార్టెంట్ లింక్స్‌లో యాక్టివేట్ యువర్ యూఏఎన్ పై క్లిక్ చేయాలి. మీ యూఏఎన్, పేరు, పుట్టిన తేదీ, మొబైల్ నంబర్ వంటి వివరాలు ఎంటర్ చేసి క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి గెట్ ఆథరైజేషన్ పిన్ పై క్లిక్ చేయాలి. మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కి ఓటీపీ వస్తుంది. ఓటీపీ ఎంటర్ చేయాలి. ఐ అగ్రీపై క్లిక్ చేసి వాలిడేట్ ఓటీపీ అండ్ యాక్టివేట్ యూఏఎన్ పై క్లిక్ చేస్తే సరిపోతుంది.



# హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్.. ఎయిర్‌టెల్‌లకు లబ్ధి..




గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బ్లూచిప్ కంపెనీల్లో టాప్ ఆరు సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,18,151.75 కోట్లు పెరిగింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్ భారీగా పుంజుకోగా, టీసీఎస్, ఎస్బీఐ నష్టాలతో ముగిశాయి.

గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ–30 ఇండెక్స్ సెన్సెక్స్‌లో బ్లూచిప్ కంపెనీల్లో ఆరు కార్పొరేట్ సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,18,151.75 కోట్లు పెరిగింది. వాటిల్లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్ భారీగా లబ్ధి పొందాయి. గత వారం బీఎస్ఈ బెంచ్‌మార్క్ సెన్సెక్స్ 354.23 పాయింట్లు (0.45శాతం), ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 77.8 పాయింట్లు (0.33 శాతం పెరిగాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్ భారీగా లబ్ధి పొందాయి. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), ఐటీసీ నష్టాలతో ముగిశాయి. టీసీఎస్, ఎస్బీఐ, హెచ్‌యూఎల్, ఐటీసీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1.15 లక్షల కోట్లు కోల్పోయాయి.

హెచ్‌డీఎఫ్సీ బ్యాంక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 32,639.98 కోట్ల వృద్ధితో రూ.13,25,090.58 కోట్లకు చేరుకుంది. భారతీ ఎయిర్‌టెల్ ఎం–క్యాప్ రూ.31,003.44 కోట్లు పుంజుకుని రూ.9,56,205.34 కోట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్ ఎం–క్యాప్ రూ.29,032.08 కోట్లు పెరిగి రూ.5,24,312.82 కోట్ల వద్ద ముగిసింది.

ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.21,114.32 కోట్ల వృద్ధితో రూ.7,90,074.08 కోట్ల వద్ద స్థిర పడింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎం–క్యాప్ రూ.2,977.12 కోట్లు పెరిగి రూ.17,14,348.66 కోట్ల వద్ద నిలిచింది. ఐసీఐసీఐ బ్యాంక్ ఎం–క్యాప్ రూ.1,384.81 కోట్లు పుంజుకుని రూ.8,87,632.56 కోట్ల వద్ద ముగిసింది.

ఐటీసీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.39,474.45 కోట్ల పతనంతో రూ.5,39,129.60 కోట్లతో సరిపెట్టు కుంది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఎం–క్యాప్ రూ.33,704.89 కోట్లు నష్టపోయి రూ.5,55,361.14 కోట్లకు పరిమితమైంది. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) ఎం–క్యాప్ రూ.25,926.02 కోట్లు కోల్పోయి రూ.6,57,789.12 కోట్ల వద్ద నిలిచింది. టీసీఎస్ ఎం–క్యాప్ రూ.16,064.31 కోట్లు నష్టపోయి రూ.14,57,854.09 కోట్ల వద్ద ముగిసింది.

గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ–30లో టాప్–10 సంస్థల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ మొదటి స్థానంలో నిలిచింది. తర్వాతి స్థానాల్లో టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), ఐటీసీ, బజాజ్ ఫైనాన్స్ నిలిచాయి.

# ఖాతాల్లో దొంగసొమ్ము మార్పిడి ఇకపై కష్టమే

కృత్రిమ మేధ (ఏఐ)ని ఉత్పత్తి, టెక్నాలజీ రంగాల్లోనే కాకుండా బ్యాంకింగ్ కార్యకలాపాల్లోనూ విస్తృతంగా అమలు చేసేందుకు అడుగులు పడుతున్నాయి. దీనికి తాజా ఉదాహరణే 'మ్యూల్‌హంటర్.ఏఐ' అనే టెక్నాలజీ సాధనం. మనీ మ్యూల్ ఖాతాలను పసిగట్టడం, ఆ ఖాతాల్లోని సొమ్మును జప్తు చేయడం ప్రధాన లక్ష్యంగా దీన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఆవిష్కరిం చింది. ఈ ప్రాజెక్టులో కెనరా బ్యాంకు, బెంగళూరులోని రిజర్వ్ బ్యాంక్ ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌బీఐహెచ్) క్రియాశీలక పాత్ర పోషించాయి. దీనికి సంబంధించిన ప్రయోగాత్మక ప్రాజెక్టును కెనరా బ్యాంకులో నిర్వహించా రు. మెరుగైన ఫలితాలు రావడంతో, దీన్ని ఇప్పుడు దాదాపు అన్ని బ్యాంకులు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాయి. ఇప్పటి వరకు దాదాపు 5 లక్షలకు పైగా మనీ మ్యూల్ ఖాతాలను గుర్తించి, వాటిల్లో లావా దేవీలను నిలిపివేశారు. ఎస్‌బీఐ, పంజాబ్ నేషనల్ బ్యాంకు, కెనరా బ్యాంకు, ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకుల్లో ఈ తరహా ఖాతాలను అధికంగా గుర్తించారు. ఈ ఖాతాల్లోని రూ.116 కోట్ల సొమ్మును 'ఫ్రీజ్' చేసినట్లు తెలిపారు. 'మ్యూల్‌హంటర్' తో తక్కువ సమయంలోనే మంచి ఫలితాలు కనిపిస్తున్నాయని వివరించారు. దొంగతనాలు, మోసాలు చేసి సంపాదించిన సొమ్మును (క్రైమ్ మనీ), వేరొకరి బ్యాంకు ఖాతాల ద్వారా అధికారిక సొమ్ముగా మార్చేందుకు ప్రయత్నించడాన్నే 'మనీ మ్యూల్'గా వ్యవహరిస్తున్నారు. ఎంతోకొంత నగదు తీసుకుని, తమ బ్యాంక్ ఖాతా నిర్వహించేందుకు అపరిచిత వ్యక్తులకు అనుమతి ఇచ్చేవారినే మ్యూల్‌గా పేర్కొంటున్నారు. తమ వలకు చిక్కే ఇలాంటి బ్యాంకు ఖాతాదార్ల కోసం నేరగాళ్లు ప్రయత్నాలు చేస్తుంటారు. ఎంతో కొంత సొమ్ము వస్తుందనే ఆశతో, బ్యాంకింగ్ కార్యకలాపాలపై అవగాహన లేని వ్యక్తులు, తమ బ్యాంకు ఖాతా వివరాలను ఈ నేరగాళ్లకు అప్పగిస్తారు. ఈ ఖాతాల్లో ఇష్టారాజ్యంగా లావాదేవీలు నిర్వహించి, ఆ తర్వాత అడ్రసు లేకుండా పోవడం నేరస్తుల నైజం. తదుపరి పోలీసుల దర్యాప్తులో సదరు బ్యాంకు ఖాతాదార్లే, తమ ఖాతాల్లో జరిగిన లావాదేవీలకు సమాధానం చెప్పుకోవాల్సి వస్తుంది. ఇటువంటి ఖాతాలను గుర్తించడం, అందులోని సొమ్మును జప్తు చేయడం ప్రధాన లక్ష్యంగా 'మ్యూల్‌హం టర్.ఏఐ' ని రూపొందించారు. దీని కోసం కృత్రిమ మేధ, మెషీన్ లెర్నింగ్, క్లౌడ్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. ఈ ఏఐ సాధనం, ప్రత్యేక అల్గోరిథమ్ ఉపయోగించి బ్యాంకు ఖాతాలను జల్లెడ పడుతుంది. ఆయా ఖాతాల్లోని లావాదేవీలను విశ్లేషిస్తుంది. అనుమానా స్పద లావాదేవీలు కనిపించిన వెంటనే, ఆ ఖాతాకు 'రెడ్ ఫ్లాగ్' సూచిస్తుంది. ఖాతా 'సీజ్' అవుతుంది. తదుపరి నేరగాళ్లతో పాటు సంబంధిత ఖాతాదార్లకూ ఇబ్బందులు తప్పవు. ఈ కృత్రిమ మేధను అన్ని బ్యాంకుల్లో వినియోగి ంచాలని ఆర్‌బీఐ ఇటీవల సూచించింది. ఆ మేరకు బ్యాంకులు అప్రమత్తం అయ్యాయి. అందువల్ల మున్ముందు బ్యాంకు ఖాతాల ద్వారా 'క్రైమ్ మనీ' ని తరలించడం, వివిధ బ్యాంకులకు బదిలీ చేయడం, దాన్ని అధికారిక సొమ్ముగా మార్చడం కుదరకపోవచ్చు. దీంతోనే ఆగకుండా కృత్రిమ మేధ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇతర అవసరాలకు సైతం వినియోగించడానికి ఆర్‌బీఐ, బ్యాంకులు సన్నాహాలు చేస్తున్నాయి. సైబర్ నేరగాళ్ల వలకు బ్యాంకు ఖాతాదార్లు చిక్కి నష్టపోకుండా నివారించడానికి ఫ్రీ–ఏఐ (ఫ్రేమ్‌వర్క్ ఫర్ రెస్పాన్సిబుల్ అండ్ ఎథికల్ ఎనేబుల్‌మెంట్ ఆఫ్ ఏఐ) అనే కొత్త ప్రాజెక్టును చేపట్టింది. దీని కోసం ప్రత్యేకంగా ఒక బృందాన్ని ఏర్పాటు చేయడానికి ఆర్‌బీఐ చర్యలు తీసుకుంటోంది.

# ముస్లింల అడ్డాలో ఆప్‌ను దెబ్బకొట్టి బీజేపీ గెలుపు



ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీని మజ్లిస్ పార్టీ దెబ్బకొట్టింది. ముస్లింల అడ్డాలో ఓట్లు చీల్చడంతో అక్కడ బీజేపీ విజయం సాధించింది. ఢిల్లీ ఎన్నికల్లో రెండు స్థానాల్లో పోటీ చేసిన మజ్లిస్.. ఏం ప్రభావం చూపకపోయినా ఓట్ల శాతాన్ని మాత్రం చీల్చింది. ముస్తాఫాబాద్, ఓక్లా నియోజకవర్గాల్లో ఎంఐఎం అభ్యర్థులు పోటీ చేయగా.. ఆ స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది. ఇందులో మరీ ముఖ్యంగా ముస్లిం ఓటర్లు బాగా ఉండే ముస్తాఫాబాద్ స్థానంలో ఓట్లు చీలిపోవడంతో కాషాయపార్టీ గెలుపొందింది. దేశంలోని వివిధ ఎన్నికల్లో ఆల్ ఇండియా మజ్లిస్ ఎ ఇత్తెహాదుల్ ముస్లిమీన్–ఏఐఎంఐఎం పోటీ చేసిన ప్రాంతాల్లో బీజేపీ గెలుస్తుంది అనే వాదన ఉంది.

ఇప్పుడు ఇదే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి రుజువు అయింది. ఢిల్లీ ఎన్నికల్లో ముస్తాఫాబాద్, ఓక్లా నియోజకవర్గాల్లో ఎంఐఎం పార్టీ తమ అభ్యర్థులను రంగంలోకి దింపింది. అయితే ఈ రెండు చోట్లా ఆ పార్టీ ఓటమి పాలైంది. అయితే కీలకంగా ఉన్న ముస్తాఫాబాద్ స్థానంలో ఆ పార్టీ ఆప్‌కు పడే ఓట్లను చీల్చిందని.. ఫలితంగా ఆ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి విజయం సాధించారనే వాదన బలంగా తెరపైకి వచ్చింది. అయితే ముస్తాఫాబాద్ నియోజకవర్గంలో ఎంఐఎం పార్టీ తరఫున తాహిర్ హుస్సేన్ పోటీ చేశారు. అయితే 2020 ఢిల్లీ అల్లర్ల కేసులో నిందితుడిగా తాహిర్ హుస్సేన్ ఉన్నారు. ఈ కేసులో జైలుకు వెళ్లిన ఆయన.. ఎన్నికల వేళ.. బెయిల్‌పై బయటికి వచ్చి ప్రచారం చేశారు. ఈ నియోజకవర్గంలో ముస్తఫాబాద్ బీజేపీ అభ్యర్థి మోహన్ సింగ్ బిస్త్ ఘన విజయం సాధించారు. ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి ఆదిల్ అహ్మద్ ఖాన్‌పై 17,578 ఓట్ల తేడాతో మోహన్ సింగ్ బిస్త్ గెలిచారు. ఇక మూడో స్థానంలో నిలిచిన తాహిర్ హుస్సేన్‌కు 33,474 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. ఇక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అలీ మెహందీకి కేవలం 11,763 ఓట్లు మాత్రమే పడ్డాయి.

ఓట్ల శాతం పరంగా చూస్తే బీజేపీ అభ్యర్థి మోహన్ సింగ్ బిస్త్‌కు 42.36 శాతం.. ఆప్ అభ్యర్థి ఆదిల్ అహ్మద్ ఖాన్‌కు 33.62 శాతం.. ఎంఐఎం అభ్యర్థి తాహిర్ హుస్సేన్‌కు 16.64 శాతం వచ్చాయి. అయితే ఈ ఎన్నికల్లో తాహిర్ హుస్సేనే గెలవకపోయినప్పటికీ ఆయనకు మంచి ఓట్లే పడ్డాయి. ఈ నియోజకవర్గంలో ఆప్‌కు పడే ముస్లిం ఓట్లు కాస్తా.. ఎంఐఎం అభ్యర్థికి పడటంతో ఈ స్థానంలో బీజేపీ అభ్యర్థి మోహన్ సింగ్ బిస్త్ గెలిచారనే వాదనలు వినిపిస్తున్నాయి.

ఢిల్లీ అల్లర్ల కేసులో నిందితుడిగా ఉన్న తాహిర్ హుస్సేన్ బెయిల్‌పై బయటికి వచ్చి ముస్తాఫాబాద్ ఎన్నికల్లో ముమ్మరంగా ప్రచారం చేశారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కూడా ఈ ఎన్నికల్లో తాహిర్ హుస్సేన్ కోసం ప్రచారం చేశారు. ఇక ముస్తాఫాబాద్‌లో 2.6 లక్షల మంది ఓటర్లు ఉండగా.. అందులో 40 శాతం ముస్లింలు, 60 శాతం హిందువులు ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఎంఐఎం తరఫున తాహిర్ హుస్సేన్ బరిలోకి దిగడంతో ముస్లిం ఓట్లను చీల్చి బీజేపీకి లబ్ధి చేకూర్చారని కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు ఎన్నికల ప్రచారంలోనే ఆరోపించాయి. 2020 ఫిబ్రవరి 23వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ఈశాన్య ఢిల్లీలో అల్లర్లు చెలరేగాయి. ఈ అల్లర్లలో మొత్తం 53 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. వారిలో 40 మంది ముస్లింలు ఉండగా..

మరో 13 మంది హిందువులు ఉన్నట్లు ఢిల్లీ పోలీసులు వెల్లడించారు. ఆ సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున కౌన్సిలర్‌గా ఉన్న తాహిర్ హుస్సేన్‌పై.. అల్లర్లలో అతని పేరు తెరపైకి రావడంతో ఆప్ ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఇక ఐబీ ఉద్యోగి అంకిత్ శర్మ హత్యతో పాటు పలు కేసులు కూడా తాహిర్ హుస్సేన్‌పై నమోదయ్యాయి. ఎన్నికల అఫిడవిట్ ప్రకారం తాహిర్ హుస్సేన్‌పై 10 ఎఫ్ఐఆర్లు, ఒక ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసు ఉన్నాయి. అతడికి సుమారు రూ.42 లక్షల చరాస్తులు. ఆయన భార్య పేరుతో రూ.43 లక్షల విలువైన చరాస్తులు ఉన్నాయి. స్థిరాస్తుల విషయానికొస్తే ఆయనకు రూ.8.85 కోట్లు.. ఆయన భార్యకు రూ.9 కోట్లకు పైగా ఆస్తులు ఉన్నాయి.

# యూఎస్‌ఎయిడ్‌పై ట్రంప్‌నకు ఎదురుదెబ్బ



సహాయ సంస్థ 'యూఎస్‌ఎయిడ్'ను నిర్వీర్యం చేసేందుకు అధ్యక్షుడు ట్రంప్, ఆయన స్నేహితుడు ఎలాన్ మస్క్‌లు చేపట్టిన చర్యలకు బ్రేక్ పడింది. ఈ సంస్థలో పనిచేస్తున్న వేలమంది సిబ్బందిని ఉద్యోగం నుంచి తొలగించే ప్రణాళికలను తాత్కాలికంగా నిలిపివేయాలని ఫెడరల్ న్యాయమూర్తి ఒకరు ఆదేశించారు.

సహాయ సంస్థ యూఎస్‌ఎయిడ్'ను నిర్వీర్యం చేసేందుకు అధ్యక్షుడు ట్రంప్, ఆయన స్నేహితుడు ఎలాన్ మస్క్‌లు చేపట్టిన చర్యలకు బ్రేక్ పడింది. ఈ సంస్థలో పనిచేస్తున్న వేలమంది సిబ్బందిని ఉద్యోగం నుంచి తొలగించే ప్రణాళికలను తాత్కాలికంగా నిలిపివేయాలని ఫెడరల్ న్యాయమూర్తి ఒకరు ఆదేశించారు. విదేశాల్లో పనిచేస్తున్న యూఎస్‌ఎయిడ్ సంస్థ సిబ్బంది, వారి కుటుంబాలను ప్రభుత్వ ఖర్చుతో అమెరికాకు తీసుకువచ్చేందుకు 30 రోజుల పరిపాలనా పరమైన సెలవులో ఉంచడానికి సంబంధించిన ఆదేశాలనూ అడ్డుకునేందుకు యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి కార్ల్ నికోల్స్ అంగీకరించారు. అధ్యక్షుడి ఆదేశాలు అమెరికా సిబ్బంది, వారి భార్యాపిల్లలను అనవసరమైన ప్రమాదంలో పడేస్తాయని, ఆర్థికంగా నష్టం చేకూరుస్తాయని ఈ సందర్భంగా న్యాయమూర్తి పేర్కొన్నారు. మాజీ అధ్యక్షుడు బైడెన్ ప్రభుత్వ రహస్య సమాచారాన్ని పొందే వీలును ట్రంప్ రద్దు చేశారు. బైడెన్ రహస్య సమాచారం తెలుసుకోవాల్సిన అవసరం లేదని, ఆయనకు రోజువారీ ప్రాతిపదికన సమాచారం నివేదించే సదుపాయాన్ని రద్దు చేస్తున్నామని ప్రకటించారు. "2021లో బైడెన్ అప్పటికి దేశ మాజీ అధ్యక్షుడినైన నాకు జాతీయ భద్రత గురించి సమాచారం అందించకుండా దేశ గూఢచార విభాగానికి ఆదేశాలు జారీ చేశారు. నేను అదే సంప్రదాయాన్ని అనుసరిస్తున్నా" అని ట్రంప్ 'ఎక్స్'లో పేర్కొన్నారు.

# ఢిల్లీ సీఎం పదవికి ఆతిశీ రాజీనామా..



ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు పంపించారు. ఢిల్లీలో ఇప్పటివరకు అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ ఈ ఎన్నికల్లో ఓడిపోయి.. బీజేపీ గెలిచింది. ఈ నేపథ్యంలోనే బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు వీలుగా ఆతిశీ రాజీనామా చేశారు. మరోవైపు.. ఆప్ అగ్రనేతల్లో కేజ్రీవాల్, మనీష్ సిసోడియా ఓడిపోయినా.. ఆతిశీ మాత్రం తన నియోజకవర్గం లో విజయం సాధించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. మొత్తం 70 స్థానాలు ఉన్న ఢిల్లీ అసెంబ్లీలో ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు శనివారం వెల్లడయ్యాయి. ఈ ఫలితాల్లో అధికార ఆప్ కేవలం 22 స్థానాలకే పరిమితం కాగా.. ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ 48 స్థానాల్లో గెలిచి.. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ గద్దపై కాషాయ జెండాను ఎగురవేసింది. ఈ నేపథ్యంలోనే ఢిల్లీలో అధికార మార్పు జరగనుంది. ఇందుకోసం ఇప్పటివరకు ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్న ఆతిశీ.. ఆదివారం రాజీనామా చేశారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనాకు తన రాజీనామా లేఖను.. ఆతిశీ సమర్పించారు.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సహా అగ్రనేతలు ఓటమి పాలయ్యారు. ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్, సౌరభ్ భరద్వాజ్ ఘోర ఓటమిని చవిచూశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ మాత్రం కల్కాజీ నియోజకవర్గం నుంచి స్వల్ప తేడాతో గెలుపొందారు. ఒకానొక దశలో వెనుకంజలో ఉన్న ఆతిశీ.. చివర్లో పుంజుకుని బీజేపీ అభ్యర్థి రమేష్ బిధూరిపై 3521 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. అయితే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత మాట్లాడిన ఆతిశీ.. ఈ ఎన్నికల్లో ఓటమి ఆప్‌కు పెద్ద ఎదురుదెబ్బ అని పేర్కొన్నారు. ఇక తనపై నమ్మకం ఉంచి.. తనను గెలిపించినందుకు తన నియోజకవర్గం కల్కాజీ ఓటర్లకు ఆతిశీ ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ చేస్తున్న అక్రమాలు, అవినీతికి వ్యతిరేకంగా తమ పార్టీ పోరాటం కొనసాగిస్తూనే ఉంటుందని ఆతిశీ స్పష్టం చేశారు.

# బస్సును ఢీకొట్టిన ట్రక్కు.. మంటలు చెలరేగి 41 మంది సజీవ దహనం

మెక్సికో దేశంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. అతి వేగంగా వచ్చిన ఓ ట్రక్కు.. బస్సును ఢీకొట్టింది. దీంతో ఒక్కసారిగా మంట లు చెలరేగి.. బస్సు తగలబడిపోయింది. ఈ ఘటనతో ఆ బస్సులోని 41 మంది కాలిబూడి దయ్యారు. వెంటనే సమాచారం అందుకున్న అధికారులు, రెస్క్యూ సిబ్బంది.. సంఘటనా స్థలానికి చేరుకుని.. సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలు కాలిపోవ డంతో వాటిని గుర్తించడం కష్టంగా మారింది. మెక్సికోలో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వెళ్తున్న ఓ బస్సును.. ట్రక్కు ఢీకొట్టడంతో ప్రమాదం చోటు చేసుకుంది. ట్రక్కు ఢీకొట్టడంతో బస్సులో మంటలు అంటు కున్నాయి. చూస్తుండగానే క్షణాల్లో మంటలు బస్సు మొత్తం వ్యాపించాయి. దీంతో ఆ బస్సులో ఉన్న ప్రయాణికులు బయటకు రావడ ం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలోనే వారికి మంటలు అంటుకోవడంతో ఏకంగా 41 మంది ప్రయాణికులు ఆ బస్సులోనే మంటలు అంటుకుని.. సజీవ దహనం అయ్యారు. మరికొందరు గాయాలతో బయటపడి ప్రాణాలు దక్కించుకున్నా రు. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 48 ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో ట్రక్కు డ్రైవర్ కూడా ప్రాణాలు కోల్పో యినట్లు అధికారులు వెల్లడిం చారు. దక్షిణ మెక్సికోలోని కాన్కున్ నుంచి టబాస్కోకు బస్సు వెళ్తుండగా.. ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మొత్తం బస్సులో 48 మంది ప్రయాణికులు ప్రయాణిస్తుండగా.. అందులో 38 మంది ప్రయాణికులు, ఇద్దరు డ్రైవర్లు ప్రాణాలు కోల్పోయారు. ఇక ఈ ప్రమాదానికి కారణం అయిన ట్రక్కు డ్రైవర్ కూడా ఈ ప్రమాదంలో చనిపోయినట్లు అధికారులు గుర్తించారు. ట్రక్కు ఢీకొన్న వెంటనే బస్సులో మంటలు చెలరేగడంతో ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుందని ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. ఇప్పటివరకు దాదాపు



అన్ని మృతదేహాలను వెలికితీశామని చెప్పిన అధికారు లు.. మరికొన్ని అందులోనే ఉండిపోయినట్లు వెల్లడించారు. ప్రమాదం ధాటికి బస్సు పూర్తిగా దగ్ధమైనట్లు అధికారులు చెప్పారు. ప్రమాదంలో మరణించిన వారి వివరాలను సేకరించి.. వారి కుటుంబ సభ్యులకు అప్పగించనున్నట్లు అధికారులు తెలిపారు. సంఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని.. ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. అయితే మృతదేహాలు మంటల్లో పూర్తిగా కాలిపోవడంతో.. వారిని గుర్తించడం కష్టంగా మారిందని చెబుతున్నారు. ఈ ఘోర ప్రమాదం పై టబాస్కో రాష్ట్రంలోని కోమల్‌కాల్కో నగర మేయర్ ఓవిడియో పెరాల్టా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాన్కున్ నుంచి టబాస్కోకు వెళ్లే బస్సు ప్రమా దానికి గురి కావడం పట్ల తీవ్రం గా చింతి స్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుం బాలకు సంతాపం తెలియజేశారు. మృతుల కుటుం బాలకు అన్ని విధాలుగా ఆదుకుంటా మని హామీ ఇచ్చారు. ఇక గాయపడిన వారిని హుటాహుటిన సమీపంలో ఉన్న ఆస్పత్రికి తర లించి అత్యవసర చికిత్స అందిస్తున్నట్లు వెల్లడిం చారు. ఈ బస్సు ప్రమాద ఘటనపై సదరు బస్సు ఏజెన్సీ స్పందించింది. ప్రమాద సమ యంలో బస్సు పరిమిత వేగంలోనే ప్రయాణి స్తోందని.. ప్రమాదానికి గల కారణం ఏంటి అనే దానిపై ఆరా తీస్తున్నామని వివరించింది. ఈ కేసు దర్యాప్తులో అధికారులకు పూర్తిగా సహకరిస్తామని బస్సు కంపెనీ స్పష్టం చేసింది.

# పిల్లలకి జ్ఞాపకశక్తి పెరగాలంటే...









చదివే పిల్లలకి జ్ఞాపకశక్తి ఉండడం వల్ల వారు చదువులో ముందుడడమే కాదు. జీవితంలోనూ ముందుంటారు. మరి అలా జ్ఞాపకశక్తి పెరగాలంటే వారికి మంచి పోషకాహారం ఇవాలి అందులో భాగంగానే నేడు పిల్లల జ్ఞాపకశక్తిని పెంచే ఫుడ్స్ గురిచి తెలుసుకుందాం.

బ్లూ బెర్రీస్.. బెర్రీస్‌లో బ్లూ బెర్రీస్ బ్రెయిన్ హెల్త్‌కి చాలా మంచిది. పరిశోధన ప్రకారం, బ్లూ బెర్రీస్ ఆంథోసైనిన్స్ ఉత్తమ సహజ వనరులు. ఈ సమ్మేళనం బ్రెయిన్లోని న్యూరాన్లు తమ కార్యకలాపాలను ప్రారంభించడానికి హెల్ప్ చేస్తుంది.

బ్రకోలీ.. పిల్లలకి బ్రకోలీ ఇవ్వడం కూడా చాలా మంచిది. దీనిలో విటమిన్ కె పుష్కలంగా ఉండి జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. బ్రకోలీ బ్రెయిన్ హెల్త్‌కి చాలా మంచిది. దీని వల్ల శరీరం కేంద్ర నాడీ వ్యవస్థ సరిగ్గా పనిచేయడానికి సాయపడుతుంది.

డ్రైఫ్రూట్స్.. నట్స్, డ్రైఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా మంచివని చెబుతారు. రోజూ కొన్ని డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. మాంసకృత్తులు, ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్స్, ఖనిజాలు పుష్కలంగా వాల్‌నట్స్, పిస్తాలు, బాదం, జీడిపప్పులు పిల్లలకి తినిపించండి. దీని వల్ల పిల్లల నాడీ వ్యవస్థని ఆరోగ్యంగా ఉండడానికి డ్రై ఫ్రూట్స్ హెల్ప్ చేస్తాయి.

చేపలు.. పిల్లలకి ఇచ్చే బెస్ట్ ఫుడ్స్‌లో చేపలు కూడా ఉంటాయి. ఇందులో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్‌ని కలిగి ఉన్న చేప పిల్లల అభివృద్ధికి చాలా మంచిది. ఈ కొవ్వు ఆమ్లాలు బ్రెయిన్ డెవలప్‌మెంట్, పనితీరుకి చాలా మంచిది. ఒమేగా 3 అధికంగా ఉండే ఆహారాలు పిల్లలకి జ్ఞాపకశక్తిని పెంచుతాయి. కాబట్టి, పిల్లలకి రెగ్యులర్‌గా చేపలని తినిపించొచ్చు.

ఆకుకూరలు.. పిల్లలకు ఆకుకూరలు పెట్టడం చాలా మంచిది. ఆకుకూరలు జీవక్రియని పెంచుతాయి. ఇది త్వరగా జీర్ణమవుతుంది. శరీరానికి పోషకాలను అందిస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. పాలకూరలో ఫోలేట్ పుష్కలంగా ఉంటుంది. ఇది నాడీ వ్యవస్థ పనితీరుని మెరుగుపరుస్తుంది. ఇది జ్ఞాపకశక్తిని పెంచే విటమిన్లు, ఖనిజాలకి మూలం.

గుడ్డు.. పిల్లలకి ప్రతిరోజూ గుడ్లు ఇవ్వడం చాలా మంచిది. గుడ్డులో ప్రోటీన్ ఉంటుంది. ఇది పిల్లలకి పెట్టడం వల్ల వారికి శక్తి పెరుగుతుంది. కోడిగుడ్డు పచ్చ సొనలో కోలిన్ పుష్కలంగా ఉంటుంది. దీని వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఇది మాత్రమే కాదు గుడ్లలో ఫోలేట్, ఫాస్పరస్, కాల్షియం, జింక్, సెలీనియంతో పాటు విటమిన్స్ ఎ, బి2, బి5, బి6, డి, ఇ, కెలు కూడా పుష్కలంగా ఉన్నాయి. ఇవన్నీ జ్ఞాపకశక్తి, బ్రెయిన్ డెవలప్‌మెంట్‌ని ప్రోత్సహిస్తాయి.

# విటమిన్ డి అందాలంటే ఇవి తినండి..













బాడీలో విటమిన్ డి లోపం కారణంగా చాలా సమస్యలు వస్తాయి. విటమిన్ డి లోపం ప్రపంచ జనాభాలో 13 శాతం వరకూ ఎఫెక్ట్ చేస్తుంది. అందుకే అసలు విటమిన్ డి ఎందుకు అవసరం. రోజు ఎంత తినాలో ఎలా సమస్యని అధిగమించాలో ఇప్పుడు చూద్దాం.

విటమిన్ డి లోపం ఎందుకొస్తుంది..

విటమిన్ డి అంటే.. విటమిన్ డి కొవ్వులో కరిగే విటమిన్ ఇది కాల్షియం శోషణకి చాలా ముఖ్యమైనది. విటమిన్ డి ఆరోగ్య కణాల పెరుగుదలకు, ఆరోగ్య సమస్యలు రాకుండా చేస్తుంది. దీని వల్ల ఎముకల బలంగా మారతాయి. పిల్లల్లో రికెట్స్ వ్యాధిని రాకుండా చేస్తుంది. వయసు ఎక్కువగా ఉన్నవారిలో బోలు ఎముకల సమస్య నుంచి కాపాడుతుందని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ చెబుతోంది.

రోజుకి ఎంత విటమిన్ డి.. నేషనల్ అకాడమీ ఆఫ్ మెడిసిన్ 600-800 సరిపోతుందని చెబుతోంది. రోజుకి 4000 విటమిన్ డి తీసుకోవడం చాలా మందికి అవసరమని చెబుతున్నారు. అయితే, కొంతమందికి రక్తస్థాయిలను పెంచడానికి తాత్కాలికంగా ఎక్కువ మోతాదులో అవసరం కావొచ్చు. నాన్ టాక్సిక్ అయినప్పటికీ, 4000 యొక్క దీర్ఘకాలిక మోతాదులు ఉత్తమంగా నివారించబడతాయి.

ఎండకి ఎందుకు ఉండాలంటే.. సూర్యరశ్మిని విటమిన్ డి అంటారు. సూర్యుని నుండి లభించే ఉత్తమ పోషకాల్లో ఒకటి. ఎండలో మనం ఉన్నప్పుడు విటమిన్ డి లభిస్తుంది. సూర్యుని నుండి లభించే ఎండ మనం ఆహారం ద్వారా తీసుకున్నదానికంటే రెండు రెట్లు ఎక్కువ. అయినా, ముదురు రంగు ఉన్నవారు మెలనిన్ ఉత్పత్తి పెరగడం వల్ల విటమిన్ డి ఉత్పత్తి తగ్గుతుంది. వృద్ధాప్యం తర్వాత చర్మంలో విటమిన్ డి సహజంగా తగ్గుతుంది. ఎండ ఉన్న ప్రదేశాల్లో ఉన్నవారికి విటమిన్ డి లోపం ఉండదు. రోజుకి ఎంతసేపు ఎండలో.. రోజువారీ విటమిన్ డి కోసం కేవలం 8 నుంచి 15 నిమిషాల వరకూ ఎండలో ఉంటే చాల్నా. ముదురు రంగు ఉన్నవారికి ఎక్కువ సమయం పడుతుంది. అయితే, 15 నిమిషాల కంటే ఎక్కువసమయం ఉండొద్దు. వీటితో పాటు కొన్ని ఫుడ్స్ తినాలి. అవేంటో చూద్దాం.

ఫ్యాటీ ఫిష్.. సీ ఫుడ్స్‌లో విటమిన్ డి ఎక్కువగా ఉంటుంది. చేపల రకాన్ని బట్టి విటమిన్ డి కంటెంట్ మారుతుంది. అందులో ట్యూనా చేప, మాకేరెల్, గుల్లలు, రొమ్యులు, సార్డినెస్, అంకోవిస్, వీటన్నింటిలో ఒమేగా 3 ఫ్యాట్స్ పుష్కలంగా ఉంటాయి.

పుట్టగొడుగులు.. పుట్టగొడుగుల్లో విటమిన్ డి పుష్కలంగా ఉంటుంది. మరీ ముఖ్యంగా అడవీ ప్రాంతంలో పెరిగిన పుట్టగొడుగుల్లో విటమిన్ డి అధిక స్థాయిలో ఉంటుంది. విషపూరిత కారకాలను నివారించడానికి నేచురల్ పుట్టగొడుగులని తినడం మంచిది.

గుడ్లు.. సహజంగానే విటమిన్ డి లభించే ఫుడ్స్‌లో గుడ్డు సొన కూడా ఒకటి కోడి జాతిని బట్టి గుడ్లలో విటమిన్ డి పరిమాణం మారు తుంది. కాబట్టి, కచ్చితంగా రోజుకి ఓ గుడ్డు తినడం మంచిది. వీటితో పాటు.. ఆవుపాలు, సోయా పాలు, బాదం పాలు, పత్తి పాలు వంటి ప్లాంట్ బేస్డ్ మిల్క్ ప్రోడక్ట్స్, నారిం జరసం, ధాన్యాలు, పెరుగు, విటమిన డి టోపు వంటి ఫుడ్స్‌లోనూ ఉంటుంది.

# బాదం నూనెతో..

బాదం నూనెతో.. ప్రకాశవంతమైన చర్మం, ఒత్తైన జుట్టు మీ సొంతం..!













అమెజాన్ మెగా ఎలక్ట్రానిక్ డేస్ ఎ లాప్‌టాప్స్, స్మార్ట్ వాచీలు, హెడ్ ఫోన్స్ ఇంకా మరెన్నో వాటిపై 65% వరకు తగ్గింపు మచ్చలేని, మృదువైన, ప్రకాశవంతమైన చర్మం.. ఒత్తైన, పట్టులాంటి పొడవైన జుట్టు కావాలని కోరుకోని అమ్మాయి ఉండదు. అయితే, కాలుష్యం, ధూళి, దుమ్ము, సూర్యకిరణాలు, ఒత్తిడి, చెడు ఆహార అలవాట్ల కారణంగా చర్మ, కేశ సమస్యలు ఎక్కువవుతున్నాయి. ఆ కారణాల వల్ల చర్మం, జుట్టు నిస్తేజంగా, నిర్జీవంగా మారుతుంది. ఈ సమస్యలకు చెక్ పెట్టి, అందాన్ని రెట్టింపు చేసుకోవడానికి బాదం నూనె సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే విటమిన్ 'ఇ', ఎ, మోనోశ్యాచురేటెడ్ ఫ్యాటీ ఆమ్లాలు, ప్రొటీన్స్, పొటాషియం, జింక్.. వంటి పోషకాలు మీ సౌందర్యాన్ని రక్షిస్తాయి.

చర్మ సమస్యలు దూరం.. చర్మంపై అప్లై చేసుకోవడానికి స్వీట్ బాదం నూనె మాత్రమే వాడాలని నిపుణులు చెబుతున్నారు. స్వీట్ బాదం నూనెలో హైపోఅలెర్జెనిక్ గుణాలు ఉంటాయి. బాదం నూనెలో ఉండే విటమిన్ ఇ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది స్కిన్ ఇన్ఫ్లమేషన్, వాపు, చికాకు, దురద వంటి చర్మ సమస్యల నుంచి ఉపశమనం ఇస్తుంది.

మెరిసే చర్మం మీ సొంతం.. చర్మానికి రోజూ బాదం నూనె అప్లై చేసుకుంటే.. ప్రకాశవంతమైన, మృదువైన చర్మాన్ని పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనిలో మెండుగా ఉండే విటమిన్ ఇ చర్మాన్ని మృదువుగా, కాంతివంతంగా ఉంచుతుంది. దీన్ని తరచూ చర్మానికి అప్లై చేసుకుంటే.. చర్మం ఛాయ కూడా మెరుగుపడుతుందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి.

ముడతలు మాయం.. చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలు ఇబ్బంది పెట్టే వారికి బాదం నూనె మేలు చేస్తుంది. ఇందులోని పోషకాలు యాంటీ ఏజింగ్ కారకాలుగా పనిచేస్తాయి. దీన్ని తరచూ రాసుకోవడం వల్ల ముడతలు కూడా మాయమవుతాయి.

డార్క్ సర్కిల్స్ దూరం.. ఈ రోజుల్లో చాలా మందిని ఇబ్బంది పెట్టే సమస్య డార్క్ సర్కిల్స్. రాత్రి పడుకునే ముందు కొన్ని చుక్కల బాదం నూనెను కళ్ల కింద అప్లై చేసుకొని మృదువుగా మర్దన చేసుకోవాలి. ఇలా రోజూ చేస్తుంటే డార్క్ సర్కిల్స్ తగ్గుతాయి.

చర్మం తాజాగా మారాలంటే.. కాలుష్యం, దుమ్ము, ధూళి వంటివి చర్మాన్ని నిర్జీవంగా మారుస్తాయి. మీ చర్మాన్ని ఫ్రెష్‌గా ఉంచుకో వాలంటే.. రెండు చెంచాల పెసరపిండిలో సరిపడా బాదం నూనె కలుపుకొని పేస్ట్‌లా చేసుకోవాలి. దీన్ని చర్మానికి నలుగులా రాసుకుంటే మృతకణాలు తొలగిపోతాయి. చర్మం తాజాగా మారుతుంది.

హెయిర్ డ్యామేజ్ అయితే.. సూర్య కిరణాలు, కాలుష్యం కారణంగా జుట్టు చివర్లు చిట్లడం, పొడిబారడం వంటి సమస్యలు కొందరిని ఇబ్బంది పెడుతుంటాయి. ఇలాంటప్పుడు బాదం నూనె, ఆముదం , ఆలివ్ నూనెల్ని సమభాగాలుగా తీసుకొని మిక్స్ చేయండి. ఈ నూనెతో కుదుళ్లను మర్దన చేసుకోవాలి. ఇలా కనీసం వారంలో రెండు సార్లు చేస్తే జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది.

జుట్టు ఒత్తుగా పెరుగుతుంది.. బాదం నూనె హెయిర్ గ్రోత్కు అద్భుతంగా పని చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇది జుట్టు పెరుగుదలను ప్రోత్సహిం చడమే కాదు.. కేశాలకు కాంతినందిస్తుంది, మృదు వుగా మారుస్తుందని అంటున్నారు . వారానికి కనీసం రెండుసార్లు ఈ నూనెతో తల మర్దన చేసుకుని తలస్నానం చేస్తే.. ఒత్తైన జుట్టు సొంతం చేసు కోవచ్చు.

# ప్రెగ్నెన్సీ టైమ్‌లో ఈ ఆసనాలు వేస్తే..!


గర్భిణుల శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. గర్భంతో ఉన్న మహిళలు ముఖ్యంగా రెండో, మూడో త్రైమాసికాల్లో కొన్ని యోగాసనాలు ప్రాక్టిస్ చేస్తే.. తల్లి, బిడ్డ ఆరోగ్యానికి మేలు జరుగుతుందని నిపుణులు అంటున్నారు. యోగా ప్రెగ్నెన్సీ సమయంలో ఎక్కువగా ఇబ్బంది పెట్టే.. వెన్నునొప్పి, వాపు, నిద్రలేమి వంటి సమస్యలను దూరం చేయడానికి సహాయపడుతుంది. అయితే, గర్భిణులు యోగాసనాలు ప్రాక్టిస్ చేసే ముందు వైద్య నిపుణులను సంప్రదించడం మేలు. యోగా నిపుణుల ఆధ్వర్యంలో యోగాసనాలు ప్రాక్టిస్ చేస్తే.. సురక్షితం అని గుర్తుంచుకోండి. ప్రెగ్నెన్సీ సమయంలో ఏ యోగాసనాలు ప్రాక్టిస్ చేస్తే తల్లి, బిడ్డ ఆరోగ్యానికి మంచిదో ఈ స్టోరీలో చూసేయండి.

వృక్షాసనం.. సుఖ ప్రసవం కావడానికి కటి వలయం, పిరుదుల్లోని కండరాలు దృఢంగా, ఫ్లెక్సిబుల్‌గా మారడం ఎంతో అవసరం. వృక్షాసనం వల్ల ఈ రెండు ప్రయోజనాలు చేకూరతాయి. అలాగే మానసిక ప్రశాంతతకు, శరీరం బ్యాలన్స్ అవడానికీ వృక్షాసనం తోడ్పడుతుంది.

ఇలా వేయండి.. వృక్షాసనం వేయడానికి.. రెండు కాళ్లూ దగ్గర పెట్టుకుని నిలబడాలి. మెల్లగా కుడికాలును పైకి లేపి కుడి పాదాన్ని ఎడమ తొడ మీద ఆనించి అరికాలితో కొద్దిగా నొక్కుతున్నట్లుగా ఉంచి ఒక్క కాలిమీద నిలబడాలి. మెల్లగా శ్వాస తీసుకుంటూ రెండు చేతులనూ భుజాల మీదుగా తల పైకి తిన్నగా తీసికెళ్లి నమస్కార ముద్రలో ఉంచాలి. చూపును ముక్కు అంచు మీద కేంద్రీకరించాలి. ఈ ఆసనంలో ఉండగలిగినంత సేపు ఉండాలి. మెల్లగా చేతులను, కాలును కిందికి దింపి సేద తీరాలి. ఇలాగే రెండో కాలితో చేయాలి. రెండు కాళ్లతో కలిపి రోజూ ఐదు నిమిషాలు చేస్తే మంచిది..











**వీరభద్రాసనంలో మోకాలి దాకా వంగి నిలబడితే మంచిది. లేదంటే మీకు కుదిరినట్లు చేయొచ్చు. ఈ భంగిమలో శ్వాస తీసుకుని వదు లుతూ కనీసం 30 క్షణాలపాటు ఉంటే మంచిది. ఇదే విధంగా కుడి కాలును వెనక్కు జరిపి చేయాలి. ఇలా కాళ్లు మారుస్తూ 30 క్షణాల చొప్పున నాలుగు సార్లు చేయాలి. వీపు, శరీరంలోని కండరాలను దృఢం చేసుకోవడానికి ఈ వ్యాయా మాలు చక్కగా ఉపయోగపడతాయి.**

ఉష్ట్రాసనం.. ప్రెగ్నెన్సీ సమయంలో మహిళలు ఉష్ట్రాసనం ప్రాక్టిస్ చేస్తే.. వెన్నెముకకు చక్కటి సపోర్ట్ లభిస్తుంది, భుజాలు, ఛాతీ, పిరుదులు.. వంటివి ఫ్లెక్సిబుల్‌గా మారతాయి. ఇక డెలివరీ సమయంలో బేబీని బయటికి నెట్టేటప్పుడు కాళ్లు ఎంత ఫ్లెక్సిబుల్‌గా ఉంటే మనపై ఒత్తిడి అంత తగ్గుతుంది.

ఇలా వేయండి.. ఉష్ట్రాసనం వేయడానికి ముందుగా మోకాళ్ల మీద కూర్చోవాలి. రెండు పాదాలనూ కిందికి అదిమిపెట్టి ఉంచాలి. వీలైనంత వెనక్కి వంగి, కుడి చేత్తో కుడి కాలి మడమని, ఎడమ చేత్తో ఎడమకాలి మడమని పట్టుకోవాలి. తలను పూర్తిగా కిందికి వంచేయాలి. శరీరం సహకరించినంత వరకే వంగండి. ఈ భంగిమలో ఎంతసేపు ఉండగలిగితే అంతసేపు ఉండొచ్చు. తర్వాత మెల్లగా రిలాక్స్ అవ్వాలి. ఇలా రెండు, మూడుసార్లు చేయాలి.

వీరభద్రసనం.. ఈ భంగిమను సాధన చేయడం వల్ల కటి వలయంలోని కండరాలకు చక్కటి వ్యాయామం అంది అవి మరింత దృఢంగా, ఫ్లెక్సిబుల్‌గా మారతాయి. తద్వారా ప్రసవం సమయంలో ఇబ్బందులు రావు.

ఇలా వేయండి.. రెండు కాళ్లూ కొంచెం దూరంగా పెట్టి సౌకర్యంగా ఉండేట్లు చూసుకోవాలి. ఎడమ పాదాన్ని వెనుకవైపునకు జరపాలి. కుడికాలు అలానే ఉండాలి. పిరుదులను వీలైనంత కిందికి వంచి, కుడి మోకాలిని 90 డిగ్రీలు వంచాలి. ఎడమ మోకాలు వంచకుండా తిన్నగానే ఉండాలి. రెండు చేతులూ భుజాలకు సమాంతరంగా చాచి ఉంచి ముందుకు చూస్తుండాలి.

వీరభద్రాసనంలో మోకాలి దాకా వంగి నిలబడితే మంచిది. లేదంటే మీకు కుదిరినట్లు చేయొచ్చు. ఈ భంగిమలో శ్వాస తీసుకుని వదులుతూ కనీసం 30 క్షణాలపాటు ఉంటే మంచిది. ఇదే విధంగా కుడి కాలును వెనక్కు జరిపి చేయాలి. ఇలా కాళ్లు మారుస్తూ 30 క్షణాల చొప్పున నాలుగు సార్లు చేయాలి. వీపు, శరీరంలోని కండరాలను దృఢం చేసుకోవడానికి ఈ వ్యాయామాలు చక్కగా ఉపయోగపడతాయి. రక్తంలో చక్కెర స్థాయుల్ని తగ్గించి, రక్తప్రసరణను క్రమబద్ధీకరించి, జీవక్రియల్ని వేగవంతం చేస్తాయివి! ఈ క్రమంలో సాధారణంగా ఊపిరి తీసుకుంటూ ఒక్కో భంగిమలో సుమారు 10 సెకన్ల పాటు ఉండాలి.



## రశ్మిక మైసా సంగీత దర్శకుడుగా
# జేక్స్ బిజోయ్

నేషనల్ క్రష్ రశ్మిక మందన నటిస్తున్న పవర్ ఫుల్, ఫీమేల్ సెంట్రిక్ యాక్షన్ మూవీ 'మైసా' ఈ సినిమాతో రవీంద్ర పుల్లె డైరెక్టర్ గా అరంగేట్రం చేస్తున్నాడు. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ సంస్థ భారీ బ్జడెట్‌తో పాన్-ఇండియా స్థాయిలో 'మైసా' సినిమాను నిర్మిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా మేకర్స్ ఒక ఇంట్రస్టింగ్ అప్డేట్ ఇచ్చారు. నాని నటించిన 'సరిపోదా శనివారం' చిత్రానికి సంగీతం అందించిన ప్రముఖ సంగీత దర్శకుడు జేక్స్ బిజోయ్ ను 'మైసా' చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ గా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జేక్స్ బిజోయ్ ట్రైబల్ వాయిద్యాలతో రీరికార్డింగ్ చేస్తున్న వీడియోను రిలీజ్ చేశారు. ఈ సౌండింగ్ అదిరిపోయింది. 'మైసా' మ్యూజికల్ గా గ్రాండ్ స్కేల్ లో వుండబోతుందని ఈ వీడియో చూస్తే అర్థమౌతోంది. 'మైసా' గోండు తెగల బ్యాక్ డ్రాప్ లో హై-ఆక్టేన్ ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ గా ఉండబోతోంది. రశ్మిక మందణ్ణ ఇంతకుముందు ఎప్పుడూ చూడని ఇంటెన్స్ అవతార్ లో కనిపించనుంది. ఈ సినిమాకు సూర్య 'రెట్రో' సినిమాకి పని చేసిన శ్రేయాస్ పి కృష్ణ డీవోపీగా పని చేస్తున్నారు. యాక్షన్ ని 'కల్కి 2898 ఏ డీ' ఫేమ్ ఆండి లాంగ్ డిజైన్ చేస్తున్నారు.



## సక్సెస్‌కు రవితేజ ఎదురుచూపు

31న వస్తున్న మాస్ జాతర

మాస్ మహరాజా రవితేజ కు సాలీడ్ హిట్ పడి చాలా కాలమే అయ్యింది. చిరంజీవితో కలిసి రవితేజ నటించిన 'వాల్తేరు వీరయ్య' తర్వాత మళ్ళీ ఆ స్థాయి సక్సెస్ ను రవితేజ చూడలేదు. అయితే బ్యాక్ టు బ్యాక్ సినిమాలు మాత్రం రవితేజ చేసేస్తున్నాడు. అక్టోబర్ 31న రవితేజ 75వ చిత్రం 'మాస్ జాతర' జనం ముందుకు రాబోతోంది. 'ధమాకా'తర్వాత శ్రీలీల మరోసారి ఈ సినిమాలో రవితేజతో జోడీ కట్టింది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా పాటలు బాగానే అలరిస్తున్నాయి. నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాతో రచయిత భాను భోగవరపు దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఇది యాక్షన్ ఎంటర్ టైనర్ జానర్ కు చెందిన సినిమా. ప్రస్తుతం రవితేజ నటిస్తున్న 76వ చిత్రానికి కూడా ఒకప్పటి రచయిత కిశోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్నాడు. 'నేను శైలగ, ఉన్నది ఒకటే జిందగీ, రెడ్' వంటి రొమాంటిక్, యాక్షన్ మూవీస్ ను తీసిన అనుభవం కిశోర్ తిరుమలకు ఉంది. పైగా అతనిది మంచి పెన్. రవితేజ సరసన ఈ సినిమా ఆషికా రంగనాథ్, కేతిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ స్పెయిన్ లో జరుగుతోంది. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ సినిమాకు మొదట్లో 'అనార్కలి' అనే టైటిల్ అనుకున్నారు. కానీ ఇప్పుడీ సినిమాకు 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' అనే పేరు పెట్టబోతున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. రాబోయే సంక్రాంతి బరిలో ఈ సినిమా కూడా నిలుస్తుందని అంటున్నారు. ఇది ఫ్యామిలీ డ్రామా. ఇక రవితేజ చేయబోతున్న 77వ చిత్రాన్ని శివ నిర్వాణ డైరెక్ట్ చేయబోతున్నాడని తెలుస్తోంది. 'నిన్ను కోరి, మజిలి, టక్ జగదీశ్, ఖుషీ' సినిమాలను తెరకెక్కించిన శివ నిర్వాణ ఈసారి థ్రిల్లర్ డ్రామాను తీయబోతున్నాడట. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ దీనిని ప్రొడ్యూస్ చేస్తుందని తెలుస్తోంది. ఇందులో రవితేజ తన వయసుకు తగ్గ పాత్ర చేస్తాడని అంటున్నారు. ఇక రవితేజ చేయబోతున్న 78వ సినిమాను కళ్యాణ్ శంకర్ డైరెక్ట్ చేస్తాడని సమాచారం. 'మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్' చిత్రాలను డైరెక్ట్ చేసిన కళ్యాణ్ శంకర్ నిజానికి 'టిల్లూ క్యూబ్' కు డైరెక్ట్ చేయాల్సి ఉంది. సూర్యదేవర నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తానని చెప్పారు. అయితే ఇప్పుడు కళ్యాణ్ శంకర్... ఆ సినిమాను పక్కన పెట్టి రవితేజతో ఓ సూపర్ హీరో మూవీ చేస్తాడని సమాచారం. సో... 'మాస్ జాతర' తర్వాత నాగవంశీ... రవితేజతో తీయబోయే సినిమా ఇది. ఇలా... వరుసగా నాలుగు డిఫరెంట్ జానర్స్ తో రవితేజ సినిమాలు చేస్తున్నాడు.

## వెట్రిమారన్ తెలుగు
# సామ్రాజ్యం
### ఎన్టీఆర్ వాయిస్‌తో ప్రోమో విడుదల





తమిళ దర్శకులలో వెట్రిమారన్ ది ఓ ప్రత్యేక శైలి. బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలిచి, వారి సమస్యలను తెరకెక్కించడంలో వెట్రిమారన్ దిట్ట. అంతేకాదు... వేరే దర్శకులతోనూ ఇలాంటి కథలనే సినిమాలుగా నిర్మించిన వ్యక్తి వెట్రిమారన్. తెలుగులోని స్టార్ దర్శకులతో సినిమాలు చేయాలని ఆయన కొంతకాలంగా అనుకుంటున్నారు. కానీ ఏ ప్రాజెక్ట్ కూడా సెట్ కావడం లేదు. ఎన్టీఆర్ తోనూ వెట్రిమారన్ సినిమా చేస్తే బాగుంటుందని భావిస్తున్న అభిమానులు చాలా మందే ఉన్నారు. ఆ మధ్య సూర్య హీరోగా వెట్రిమారన్ ఓ సినిమా చేస్తాడని వార్తలు వచ్చాయి. కానీ ఆ మూవీ అనివార్య కారణాలతో ఆగిపోవడంతో ఇప్పుడు శింబుతో 'అరసన్' మూవీని చేస్తున్నాడు వెట్రిమారన్. ఈ సినిమా తెలుగు వర్షన్ కు ఎన్టీఆర్ సైతం తన గొంతుతో చేయూతనివ్వబోతున్నాడు. శిలంబరసన్, వెట్రిమారన్ కాంబోలో తెరకెక్కుతున్న 'అరసన్'ను తెలుగులో 'సామ్రాజ్యం' పేరుతో డబ్ చేస్తున్నారు. దీని ప్రోమో శుక్రవారం ఉదయం ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ తో రాబోతోంది. ఈ మధ్య ఎన్టీఆర్ 'కింగ్ డమ్' మూవీకి వాయిస్ ఓవర్ అందించాడు. ఆ సినిమాను హిందీలో 'సామ్రాజ్య' పేరుతో డబ్ చేశారు. ఇప్పుడు 'అరసన్' మూవీని తెలుగులో 'సామ్రాజ్యం'గా డబ్ చేయడం, దాని ప్రోమోకు ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ ఇవ్వడం విశేషం. మొత్తానికి 'సామ్రాజ్యం' అనే టైటిల్ కు ఎన్టీఆర్ కు ఏదో అవినాభావ సంబంధం ఉన్నట్టుగా అనిపిస్తోంది. ఈ సినిమాను సీనియర్ నిర్మాత థాను ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఎన్టీఆర్ కు, హీరో శింబుకు మధ్య కూడా మంచి అనుబంధం ఉంది. బేసికల్ గా మంచి సింగర్ అయిన శింబు తెలుగు సినిమాల్లో కొన్ని పాటలు పాడాడు. అందులో ఎన్టీఆర్ 'బాద్ షా' మూవీ కూడా ఒకటి.



## కాంతారా చాప్టర్1కు
# దీపావళి వెలుగులు

హిట్ మూవీ 'కాంతార'కు ప్రీక్వెల్‌గా తెరకెక్కి ఆ చిత్రానికి మించిన విజయం అందుకుంది 'కాంతార చాప్టర్ అక్టోబరు 2న బాక్సాఫీసు ముందుకొచ్చిన ఈ సినిమా 12 రోజుల్లో రూ.675 కోట్లకుపైగా కలెక్షన్లు రాబట్టింది. దీపావళిని పురస్కరించుకుని కొత్త ట్రైలర్ను చిత్ర బృందం గురువారం విడుదల చేసింది. సినిమాలోని పలు కీలక సన్నివేశాలతో రూపొందించిన ట్రైలర్ ఆద్యంతం ఆసక్తిగా సాగింది. స్వీయ దర్శకత్వంలో రిషబ్‌శెట్టి హీరోగా నటించిన సంగతి తెలిసిందే.

## పెద్ది నుంచి త్వరలో
# లవ్ సాంగ్




దర్శకుడు బుచ్చిబాబు సానా రామ్‌చరణ్ హీరోగా జాన్వీ కపూర్ కథానాయికగా 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా కాంబోలో తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది' . ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ సిక్సర్ కొట్టి అభిమానుల్లో విపరీతమైన క్రేజ్ పెంచేసింది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో ఆ క్రేజ్ మరింత రెట్టింపు అయింది. దసరాకు వస్తుందనుకున్న ఫస్ట్ సింగిల్ రాకపోవడంతో ఫ్యాన్స్ కాస్త నిరాశ చెందారు. అయితే దర్శకుడు బుచ్చిబాబు దీపావళికి దద్దరిలే అప్‌డేట్ ఇచ్చారు. తాజాగా జరిగిన ఓ కార్యక్రమంలో తాజా అప్‌డేట్ ఇచ్చారు దర్శకుడు సానా బుచ్చిబాబు. ఆ కార్యక్రమంలో 'పెద్ది' విశేషాలేంటని యాంకర్ ప్రశ్నించగా త్వరలో మంచి లవ్ సాంగ్ ప్రేక్షకుల ముందుకురాబోతుందని. ఆ పాటకు సంగీత దర్శకుడు ఏ.ఆర్ రెహమాన్ అదిరిపోయేలా మ్యూజిక్ ఇచ్చారని ఆయన చెప్పారు.

# వరుస సినిమాలతో అనుపమ దూకుడు



మరో రెండు సినిమాల విడుదల

మలయాళ ముద్దుగుమ్మ అనుపమా పరమేశ్వర్ ఒక్కసారిగా తన జోరు పెంచింది. గత రెండు మూడేళ్ళుగా సెట్స్ మీద ఉన్న ఆమె సినిమాలన్నీ వరుస పెట్టి విడుదల కావడం మొదలైంది. దాంతో ఈ యేడాది అనుపమా పరమేశ్వరన్ నటించిన సినిమా మొత్తం ఆరు జనం ముందుకు వచ్చినట్టయ్యింది. విశేషం ఏమంటే ఈ ముద్దుగమ్మ నటించిన నాలుగు చిత్రాలు ఇప్పటికే ఈ యేడాది విడుదల కాగా, గురువారం ఓ మలయాళ చిత్రం, శుక్రవారం తమిళ చిత్రం జనం ముందుకు వస్తున్నాయి. ఈ యేడాదిలోనే ప్రదీప్ రంగనాథన్ సరసన అనుపమా పరమేశ్వరన్ నటించిన 'డ్రాగన్' మూవీ విడుదలైంది. ఇది తెలుగులోనూ వచ్చింది. ఆ తర్వాత అనుపమా పరమేశ్వరన్ నటించిన మలయాళ చిత్రం 'జానకి వి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' సినిమా వచ్చింది.అనుపమా ఎంతో ఇష్టంగా చేసిన సినిమా 'పరదా'. తెలుగులో 'సినిమా బండి, శుభం' చిత్రాలను తెరకెక్కించిన ప్రవీణ్ కాండ్రేగుల ఈ సినిమాను రూపొందించాడు. విడుదలకు ముందు ఎంతో బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమా ఆ తర్వాత పెద్దంత ప్రభావాన్ని చూపించలేక పోయింది. ఈ సినిమా ప్రమోషన్స్ లో అనుపమా పరమేశ్వరన్ భావోద్వేగానికి గురి సోషల్ మీడియాలో ఆమె గురించి విశేష ప్రచారం జరిగింది. ఇక ఈ యేడాది వచ్చిన అనుపమా పరమేశ్వరన్ నాలుగో చిత్రం 'కిష్కింధపురి' . బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తో గతంలో 'రాక్షసుడు' మూవీలో నటించిన అనుపమా పరమేశ్వరన్. మరోసారి వీరిద్దరి కాంబోలో వచ్చిన 'కిష్కింధపురి' థియేట్రికల్ గా ఆశించిన స్థాయిలో కలెక్షన్స్ రాబట్టలేకపోయినా... ఓటీటీలో మంచి స్పందనే దీనికి లభించింది. తాజాగా దీపావళి కానుకగా అనుపమా పరమేశ్వరన్ నటించిన 'ది పెట్ డిటెక్టివ్' అనే మలయాళ చిత్రం గురువారం జనం ముందుకు వచ్చింది. నిజానికి ఇది గత యేడాది విడుదల కావాల్సిన సినిమా. రకరకాల కారణాలతో వాయిదా పడి ఎట్టకేలకు విడుదలైంది. ఇక శుక్రవారం ఆమె నటించిన తమిళ చిత్రం 'బైసన్' విడుదల కాబోతోంది. మారి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సీనియర్ హీరో విక్రమ్ తనయుడు ధృవ్ హీరోగా నటించాడు. కబడ్డీ నేపథ్యంలో ఈ సినిమా రూపుదిద్దుకుంది. 'బైసన్' తెలుగు వర్షన్ ఓ వారం తర్వాత 24న విడుదల కాబోతోంది. గతంలో మారి సెల్వరాజ్ తెరకెక్కించిన 'పరియేరుమ్ పెరుమాళ్'లో తనకు నటించే అవకాశం వచ్చిందని, కానీ అప్పుడు దాన్ని ఉపయోగించుకోలేక పోయానని, ఇప్పుడు మరోసారి ఆయన మూవీ 'బైసన్'లో ఛాన్స్ దక్కడం ఆనందాన్ని కలిగించిందని అనుపమా చెబుతోంది. మరి ఈ రెండు సినిమాల్లో ఏదైనా ఆమెకు మెమొరబుల్ హిట్ ను అందిస్తుందేమో చూడాలి.



## రూ.60 కోట్లు డిపాజిట్ చేయమన్న కోర్టు..
### శిల్పాశెట్టి దంపతుల పిటిషన్ విత్‌డ్రా



విదేశీ పర్యటనకు వెళ్లడానికి అనుమతి కోరుతూ శిల్పాశెట్టి దంపతులు బాంబే హైకోర్టులో ఇటీవల పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఆ పిటిషన్‌ను వారు విత్‌డ్రా చేసుకున్నారు. ఓ వ్యాపారవేత్తను రూ.60 కోట్ల మేర మోసం చేసిన కేసులో శిల్పాశెట్టి, ఆమె భర్త రాజ్‌కుంద్రా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వీరికి ముంబయి పోలీసుల ఆర్థిక నేరాల విభాగం లుకౌట్ నోటీసులు (ఎల్‌వోసీ) కూడా జారీ చేసింది. దాన్ని కొట్టివేయాలని కోరుతూ.. వృత్తిపరంగా విదేశాలకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలంటూ కొన్ని రోజుల క్రితం పిటిషన్ దాఖలు చేయగా కోర్టు తిరస్కరించింది. ఒకవేళ దేశం విడిచి వెళ్లాలంటే ముందు రూ.60 కోట్లు డిపాజిట్

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,